విశాలాంధ్ర గుంటూరు జిల్లా

విజిలెన్స్ కమిటీ మెంబర్ నాగరాజుకు సత్కారం

విశాలాంధ్ర-మంగళగిరి : మంగళగిరి మండల సివిల్ సప్లయిస్ విజిలెన్స్ కమిటీ సభ్యుడిగా ఇటీవల నియమితులైన సీనియర్ జర్నలిస్ట్, ఐబీఎస్ భవన్ ప్రెస్ క్లబ్ ఇన్‌ఛార్జి నాయుడు నాగరాజును ఆంధ్రప్రదేశ్ చర్మకారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బుల్లా రాజారావు సత్కరించారు. నగరంలోని ఐబీఎస్ భవన్ ప్రెస్ క్లబ్‌లో బుధవారం జరిగిన కార్యక్రమంలో విజిలెన్స్ కమిటీ సభ్యుడు నాగరాజుకు రాజారావు శాలువా కప్పి పూలమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా బుల్లా రాజారావు మాట్లాడుతూ విధి నిర్వహణలో ఎలాంటి తారతమ్యం లేకుండా, అవినీతికి తావు లేకుండా జర్నలిస్ట్ నాగరాజు తనకు అప్పగించిన బాధ్యతలకు న్యాయం చేయగలడనే నమ్మకం తనకు ఉందన్నారు. రేషన్ బియ్యం పంపిణీ, గ్యాస్ ఏజెన్సీలు, పెట్రోలు బంకుల యజమానుల మోసాలపై వినియోగదారులు అప్రమత్తంగా ఉండాలని, వారి నుంచి ఏమైనా సమస్యలు ఎదురైతే విజిలెన్స్ కమిటీ సభ్యుడు నాగరాజు దృష్టికి తీసుకువస్తే ఆయన ఆయా సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి సత్వరమే పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు మంచికలపూడి సిరిబాబు, బత్తుల సాంబశివరావు, షేక్ సుభానీ, బాపనపల్లి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

జాతీయస్థాయి క్రీడల్లో ఎస్‌ఆర్‌ఎం వర్సిటీ ప్రతిభ

విశాలాంధ్ర-మంగళగిరి : కృష్ణా జిల్లా గుడ్లవల్లేరు ఇంజినీరింగ్ సిల్వర్ జూబ్లీ వేడుకల సందర్భంగా ఈ నెల 18 నుంచి 20వ తేదీ వరకూ జరిగిన నేషనల్ లెవల్ ఇంటర్ ఇంజినీరింగ్ కళాశాలల క్రీడా పోటీల్లో ఏపీ ఎస్‌ఆర్‌ఎం విశ్వ

విద్యాలయం విద్యా ర్థులు విశేషమైన క్రీడా పటిమను చాటి బహుమతులు గెల్చుకున్నారు. రోప్ స్కిప్పింగ్ సింగిల్స్ బౌన్స్ పోటీల్లో ఎస్‌ఆర్‌ఎం ఇంజినీరింగ్ విద్యార్థి పి.విష్ణువర్ధన్ రెడ్డి మొదటి బహుమతిని గెల్చుకున్నాడు. అదేవిధంగా రోప్ స్కిప్పింగ్ స్పీడ్ స్ప్రింట్‌లో ఇతను థర్డ్ ప్లేస్‌ను దక్కించుకున్నాడు. స్పీడ్ స్ప్రింట్ రిలే, డబుల్ డచ్ పోటీల్లో ఎస్‌ఆర్‌ఎం జట్లు రన్నర్స్‌గా నిలిచాయి. టెన్నిస్ సింగిల్స్ వి.ప్రీతమ్ అద్భుతంగా ఆడి ద్వితీయ స్థానాన్ని దక్కించుకున్నాడు. మహిళల వాలీబాల్ పోటీల్లో ఏపీ ఎస్‌ఆర్‌ఎం జట్టు గుడ్లవల్లేరు జట్టుతో తలపడి రన్నర్స్‌గా నిలిచింది. మహిళల బాస్కెట్‌బాల్ పోటీల్లోనూ ఎస్‌ఆర్‌ఎం జట్టుకు రెండో స్థానం లభించింది. వాలీబాల్ జట్టుకు భవిష్య, బాస్కెట్ బాల్ జట్టుకు రూపాలి కెప్టెన్లుగా వ్యవహరించారు. సోమవారం సాయంత్రం జరిగిన క్రీడల ముగింపు కార్యక్రమంలో నిర్వాహకులు విజేతలకు ట్రోఫీలను, పతకాలను, నగదు పారితోషికాలను అందజేశారు. ఈ సందర్భంగా విజేతలుగా నిలిచిన యూనివర్సిటీ విద్యార్థులను వైస్ ఛాన్సలర్ ఆచార్య మనోజ్ కుమార్ అరోరా, స్పోర్ట్ అసిస్టెంట్ డైరెక్టర్ సుస్మితాకుమారి, అబ్దుల్ మోహిమిన్, కోచ్ వంశీలు అభినందించారు.

సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ

విశాలాంధ్ర-మంగళగిరి : మంగళగిరి ఎమ్మెల్యే ఆర్కే కార్యాలయంలో సుమారు రూ.5 లక్షల సీఎం సహాయ నిధి చెక్కులను లబ్దిదారులకు సోమవారం ఎమ్మెల్యే ఆళ్ల రామ కృష్ణారెడ్డి, ఎమ్మెల్సీ మురుగుడు హను మంతరావు, చేనేత విభాగం రాష్ట్ర అధ్యక్షులు గంజి

చిరంజీవి చేతుల మీదగా పంపిణీ చేయటం జరిగింది. వివిధ అనారోగ్య కారణాలతో ఆసుపత్రిలో చికిత్స పొంది, ఆరోగ్యశ్రీ వర్తించని వ్యాధులకు ఎమ్మెల్యే ఆర్కే ద్వారా సీఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకోగా సీఎం సహాయనిధి నుంచి ఆసుపత్రి వైద్య ఖర్చుల నిమిత్తం మంజూరు కాబడిన సీఎం సహాయ నిధి చెక్కులను అనారోగ్య బాధితులకు అందజేశారు.

విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు పంపిణీ

విశాలాంధ్ర-పొన్నూరు : కీర్తిశేషులు కొత్తపల్లి వెంకటరత్నం చౌదరి మెమోరియల్ ట్రస్ట్, రోటరీ క్లబ్ ఆఫ్ పొన్నూరు వారి ఆధ్వర్యంలో బుధవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2022-2023 సంవత్సరంలో తెలుగులో అత్యధిక మార్కులు సాధించిన నూనె

వెంకట దుర్గ, గోళ్ళమూడి జోరోనికాలకు రూ.10 వేల స్కాలర్‌షిప్‌తో పాటు ప్రశంసాపత్రాలను అందజేయడం జరిగింది. కీర్తిశేషులు కొత్తపల్లి వెంకటరత్నం ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ఆయన కుమారుడు కొత్తపల్లి రవీంద్రనాథ్ చేతుల మీదుగా ఈ స్కాలర్‌షిప్‌లు అందజేశారు. రోటరీ క్లబ్ ఆఫ్ పొన్నూరు అధ్యక్షులు బండారుపల్లి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కొత్తపల్లి రవీంద్రనాథ్ మాట్లాడుతూ విద్యార్థులు మాతృభాష అయినా తెలుగు భాష పట్ల మక్కువతో చదవాలని అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జె.శివలక్ష్మి, రోటరీ క్లబ్ సెక్రెటరీ బి.రామారావు, సీనియర్ రోటరీ సభ్యులు పాములపాటి రవీంద్రనాథ్, గోగినేని రాధాకృష్ణ, వెలగా వెంకటేశ్వరరావు, జీఎంఎస్ గుప్తా, శివరామకృష్ణ, శ్రీనివాస్, ఎన్.మేఘనాథ్ పాల్గొన్నారు.

నిడమర్రు ఎస్సీ కాలనీలో రోడ్ల పరిశీలన

విశాలాంధ్ర-మంగళగిరి : మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలోని నిడమర్రు ఎస్సీ కాలనీలో రోడ్ల సమస్యను ఎమ్మెల్యే ఆర్కే తెలుసుకొని ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, చేనేత విభాగం రాష్ట్ర అధ్యక్షులు గంజి చిరంజీవి, కార్పొరేషన్ ఇంజనీరింగ్ విభాగం అధికారులతో, వైసీపీ నాయకులతో కలిసి ఎస్సీ కాలనీలో రోడ్లను

పరిశీలించడం జరిగింది. నిడమర్రు ఎస్సీ కాలనీలో డ్రైన్లు, రోడ్లు నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేసి డిసెంబర్ 15 నాటికి నిర్మాణ పనులను పూర్తి చేయాలని 25 క్రిస్మస్ నాటికి పూర్తిస్థాయిలో డ్రైన్లు, రోడ్లను అందుబాటులో తీసుకురావాలని కార్పొరేషన్ ఇంజనీరింగ్ విభాగం అధికారులకు ఎమ్మెల్యే సూచనలు చేశారు.

తలసేమియా బాధితులకు చెక్కు పంపిణీ

విశాలాంధ్ర-దుర్గి : మండల పరిధిలోని అడిగొప్పల గ్రామానికి చెందిన తలసేమియా బాధితురాలు కరీముల్ల కుమార్తె సయ్యద్ జాస్మిన్ కుటుంబ సభ్యులకు రూ.1,00,000ల చెక్కును మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి బుధవారం అందజేశారు. ఈ నెల 15న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి వరికపూడిశెల ఎత్తిపోతల

పనులు ప్రారంభించిన అనంతరం హెలిప్యాడ్ వద్ద సీఎం స్పందన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ జాస్మిన్ తలసేమియా వ్యాధితో బాధపడుతున్న విషయం ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. సీఎం ఆదేశాలతో జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్ తక్షణ సహాయం కింద లక్ష రూపాయల చెక్కును పంపించారు. అనంతరం ఎమ్మెల్యే బాధిత కుటుంబ సభ్యులకు గ్రామ పెద్దల సమక్షంలో చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నలబోతు పెద్దబాయి, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

రేపు గవర్నర్ పర్యటన ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలి

కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ గుంటూరు పశ్చిమ మండలం చల్లావారిపాలెం గ్రామంలో నవంబర్ 24వ తేదీన నిర్వహించనున్న వికసిత్ భారత్ సంకల్ప యాత్ర సభా కార్యక్రమంలో పాల్గొంటున్నందున కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అధికారులు సమన్వయంతో ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి ఆదేశించారు. బుధవారం కలెక్టర్‌లోని వీసీ సమావేశ మందిరంలో గవర్నర్ జిల్లా పర్యటన సందర్భంగా చేపట్టవలసిన ఏర్పాట్లపై కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి, సంయుక్త కలెక్టర్ రాజ కుమారితో కలసి అధికారులతో సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై ప్రత్యేకంగా రూపొందించిన ప్రచార వాహనాన్ని ప్రారంభించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ పథకాలపై ఫోటో ఎగ్జిబిషన్ ఏర్పాటుకు అధికారులు చర్యలు తీసు కోవాలన్నారు. సభా వేదిక ఏర్పాటు, షామియానా, కుర్చీలు, బారికేట్లు, త్రాగునీరు సౌకర్యం, వాహనాల పార్కింగ్ వంటి ఏర్పాట్లను పకడ్బందిగా చేయాలన్నారు. సభా వేదిక పరిసర ప్రాంతాల్లో పారిశుధ్యం సజావుగా చేపట్టాలన్నారు. కార్యక్రమానికి అంతరాయం కలగకుండా నిరంతరం విద్యుచ్ఛక్తి సరఫరా ఉండేటట్లు చర్యలు గైకొనాలన్నారు. కార్య క్రమంలో రాష్ట్ర, జిల్లా ప్రముఖులు, అధికారులు, ప్రజలు పాల్గొంటున్నందున అందుకు తగ్గ ఏర్పాట్లను సజావుగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. సమావేశంలో డిఆర్ఓ చంద్ర శేఖర్ రావు, పీడీ డీఆర్డీఏ హరిహరనాథ్, ఆర్డీఓ పి.శ్రీఖర్, జెడ్పి సిఈఓ జె.మోహన్ రావు, డిటీసి కరీం, డిపిఓ కె.శ్రీదేవి, డిఈఓ శైలజ, డియం అండ్‌హెచ్ఓ డా.శ్రావణ బాబు పాల్గొన్నారు.

జనరల్ ఇన్సూరెన్స్ విశ్రాంత ఉద్యోగుల సమాన ఫ్యామిలీ పెన్షన్ కోసం ఆందోళన

విశాలాంధ్ర, తెనాలి : కేంద్ర ప్రభుత్వ ఫ్యామిలీ పెన్షన్ అసమానతలపై స్థానిక జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీల విశ్రాంత ఉద్యోగుల ఆందోళన స్థానిక బోసురోడ్డులోని ఓరియం టల్ ఇన్సూరెన్స్ కార్యాలయం

వద్ద వారి డిమాండ్లను తెలియజేయుచు ప్రదర్శన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో గాలి భూషణబాబు, యడ్లపల్లి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రిజర్వుబాంకు, ఇతర కమర్షియల్ బ్యాంకులు, లైఫ్ ఇన్సూరెన్స్ కార్పోరేషన్ వారితో సమానముగా జనరల్ ఇన్సూరెన్స్ విశ్రాంత ఉద్యోగులకు కూడా ఇప్పుడున్న 15శాతం ఫ్యామిలీ పెన్షన్ సదుపాయమును 30శాతంగా పెంచవలసిందిగా కోరారు. ఈ విషయమై కేంద్రప్రభుత్వ ఆర్థికశాఖతో సెప్టెంబర్ నెల నుండి సంప్రదింపులు జరుపుతున్నామని చెప్పారు. పెన్షన్ అప్డేషను, జాతీయ పెన్షన్ పాలసీ సవరణలు కూడా చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం ఓరియంటల్ ఇన్సూరెన్స్ కంపెనీ మేనేజర్‌కు డిమాండ్ల సాధనకై మెమోరాండం ఇచ్చారు. కార్యక్రమంలో జి.కృష్ణయ్య, కె.చంద్రమౌళి, పి.పల్లంబరావు, వి.శ్యామ సుందరరావు, విశ్రాంత, రెగ్యులర్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

పైలేరియా వ్యాధిగ్రస్తులకు పాదరక్షలు పంపిణీ

విశాలాంధ్ర, తెనాలి : రోటరీక్లబ్ ఆఫ్ తెనాలి వైకుంఠపురం ఆధ్వర్యంలో పాత గవర్నమెంటు ఆసుపత్రి ఆవరణలో పైలేరియా విభాగంలో 25మందికి పాదరక్షలు ఉచితంగా పంపిణీ చేశారు. బుధవారం జరిగిన ఈ కార్యక్రమంలో

క్లబ్ అధ్యక్షులు పావులూరు రాంబాబు మాట్లాడుతూ స్థానిక వనరులను ఉపయోగించుకొని పైలేరియా వ్యాధిగ్రస్తులకు తమవంతు సహకారాన్ని అందించినట్లు తెలిపారు. పైలేరియా వ్యాధిగ్రస్తులకు పాదరక్షలు ఇవ్వాలని లెప్రా సొసైటి కోరిక మేరకు రోటరీ సభ్యులు కన్నెగంటి మురళీకృష్ణ, వీరవల్లి మురళీకృష్ణ, నరేష్ కుమార్ జైన్ సహకారంతో 10 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని లెప్రా సొసైటికి అందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో లెప్రా అసోసియేట్ అబ్దుల్ వహీద్ బాషా, ఎస్వీవో వి.పున్నారెడ్డి, రోటరీ సభ్యులు వెంకటరత్నం, ఈదర వెంకట పూర్ణచంద్ పాల్గొన్నారు.

దేవుళ్లంటేనే దొంగలకు భయంలేదు

విశాలాంధ్ర, తెనాలి : సామాన్యంగా మానవునికి పాపభీతి ఉంటుంది. అందుకోసం తెలియక తానేదైన తప్పు చేస్తే క్షమించమని ఆ దేవుని ప్రార్థిస్తాడు. కాని తెనాలి రజకచెరువు సమీపంలోని మూడు ఆలయాలలో సాయిబాబ, ఆంజనేయ స్వామి, రామా

లయాలలో ఇనుప గడియలను తొలగించి వరుస చోరీలు దొంగలు చేశారు. మొన్న దీపావళి రాత్రి మార్కెట్ సెంటర్లో 5 వ్యాపార దుకాణాలలో, ఆటోనగర్‌లో వరుస చోరీలు జరిగాయి. దీనితో ప్రజలు భయభ్రాంతులకు లోనౌతున్నారు. ఇవన్నీ దాదాపు 2లౌన్ పరిధిలో ఉన్నాయి. పోలీసులు రాత్రి నిఘా పెంచి చోరీలు పునరావృతం కాకుండా చూడాలని తెనాలి పట్టణ ప్రజలు కోరుతున్నారు.

విద్యార్థులకు నీతికథల పుస్తకాలు పంపిణీ

విశాలాంధ్ర, తెనాలి : గ్రంథాలయ వారోత్సవాల ముగింపు సందర్భంగా వేజళ్ల వెంకట సుబ్బారావు మెమోరియల్ ఎడ్యు కేషనల్ ట్రస్టు ఆధ్వర్యంలో బిసి కాలనీలోని వేజళ్ల వెంకట సుబ్బారావు పురపాలక ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు

పుస్తక పఠనంపై ఆసక్తి కలిగించేందుకు ప్రతి విద్యార్థికి నీతికథల పుస్తకాలు పంచారు. పుస్తక పఠనం చిన్నతనము నుండి అలవర్చుకోవాలని ఉన్నత చదువుల్లో రాణిస్తారని శ్రీదేవి తెలిపారు. చదివించడం, వారిచేత కథలు చెప్పించటం, బొమ్మలు గీయడం పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ట్రస్టు కార్యదర్శి వేజళ్ల నవ్య విద్యార్థులకు వ్రాతపుస్తకాలు, పెన్నులు బహూకరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సుపరిపాలనకు నాంది జగన్ పాలన

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : మంచి సుపరిపాలన అందిస్తున్న జగన్ మోహన్‌రెడ్డిని రానున్న 2024 ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిపించి ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఎమ్మెల్యే మద్దాళి

గిరిధర్ అన్నారు. పశ్చిమ నియోజకవర్గం 32వ డివిజన్ కార్పొరేటర్ ఈచంపాటి వెంకటకృష్ణ ఆధ్వర్యంలో 129వ సచివాలయం నందు 'జగన్ ఆంధ్రప్రదేశ్‌కు ఎందుకు కావాలి' అనే కార్యక్రమం బుధవారం చేపట్టారు. ఈ సందర్భంగా 129 సచివాలయంలో లబ్దిపొందిన లబ్దిదారుల డిజిటల్ బోర్డును ఎమ్మెల్యే ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యే గిరిధర్ మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వంలో చంద్రబాబు ప్రజలకు ఇచ్చిన హామీల మేరకు ఏమీ చేశారు..ఏమి చేయలేదో తెలియజేయాలని వలంటీర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో జేసిఎస్ క్లస్టర్ ఇన్‌ఛార్జ్ వేరువ ఇన్నారెడ్డి, జేసిఎస్ క్లస్టర్ అధ్యక్షులు బత్తుల దేవానంద్, అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ బందా రవీంద్రనాథ్, ఏఎంసి డైరెక్టర్ విజయ మాధవి, 32వ డివిజన్ పరిరక్షకులు రత్న ప్రసాద్, 35వ డివిజన్ అధ్యక్షులు టీఎల్వీ వీరాంజనేయులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

సంక్షేమాన్ని పేదల గడపకు చేర్చిన ఘనత వైఎస్ జగన్‌దే

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : సంక్షేమ పథకాలు పేదవాడి గడపకు చేర్చిన ఘనత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందని గుంటూరు తూర్పు నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త నూరి ఫాతిమా అన్నారు. గుంటూరు తూర్పు నియోజకవర్గంలోని 15వ వార్డులో 'జగన్ నువ్వే మా నమ్మకం' అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. నూరి ఫాతిమా మాట్లాడుతూ జగన్ పరిపాలనకు పదికి మార్కులు కాదు..100కి 100 మార్కులు వేస్తామన్న సంతోషంలో ఉన్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ మద్దిరెడ్డి సుధాకర్ రెడ్డి, వైసీపీ నాయకులు మురళీ, నన్నే, గుదే నాగేశ్వరరావు, కరిముల్లా పలువురు పాల్గొన్నారు.

శిరీష తమ్ముడిపై దాడి దుండగులను కఠినంగా శిక్షించాలి

విశాలాంధ్ర-సత్తెనపల్లి : నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ నియోజకవర్గ స్వతంత్ర అభ్యర్థి బర్రెలక్క శిరీష తమ్ముడుపై జరిగిన దాడిని జై భీమ్ రావు భారత్ పార్టీ(జీబీపీ) పల్నాడు జిల్లా అధ్యక్షుడు, న్యాయవాది జొన్నలగడ్డ విజయ్ కుమార్ తీవ్రంగా ఖండించారు. బుధవారం అంబేద్కర్ విగ్రహం వద్ద జరిగిన నిరసన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. భారతీయులై ఉండి 18 సంవత్సరాలు నిండి, ఓటు ఉన్నా ప్రతిఒక్కరూ పోటీ చేసే అధికారాన్ని రాజ్యాంగం కల్పించిందన్నారు. ఆ హక్కుతో దగా పడిన యువతి ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా నిలబడితే ప్రజాస్వామ్య బద్ధంగా ఎదుర్కోవాలే కానీ బెదిరింపులు, డబ్బులు ఆశా చూపటం, దాడులకు తెగబడటం సమంజసం కాదని హితవుపలికారు. ప్రచారంలో ఆమెకు ప్రాంతాలతో సంబంధం లేకుండా ప్రజాస్వామ్యవాదులు, మేధావులు, ప్రజాసంఘాల నాయకులు, మహిళలు, వృద్ధులు, యువతుల నుంచి వస్తున్న మద్దతును ఓర్వలేకే దాడులకు తెగపడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాతంగి సుధాకర్ రావు, కొరబండి రాబర్ట్, వర్ల వెంకటేశ్వర్లు, నందిగం గురవయ్య, గేర రమేష్ బాబు, మహంకాళి వెంకట్రావ్, మాలపాటి దేవరాజ్, జడ కమల్ కుమార్ ఉన్నారు.

చికిత్స పొందుతూ మహిళ మృతి

విశాలాంధ్ర-యడ్లపాడు : ఈ నెల 9వ తేదీన గడ్డి మందు తాగి కొండ్రుపాడులోని కాటూరి మెడికల్ వైద్యశాలలో చికిత్స పొందుతూ బుధవారం ఉదయం మహిళ మృతి చెందింది. పోలీసుల వివరణ మేరకు మండల గ్రామమైన జగ్గపురంలోని ముద్దన ఈశ్వరి(32) అనారోగ్య కారణాలతో గడ్డి మందు తాగటంతో కుటుంబ సభ్యులు కాటూరి వైద్యశాలకు తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. మృతురాలికి ఇద్దరు పిల్లలు ఉన్నట్లు, తల్లి అప్పమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు వివరించారు.

వేగవంతంగా భూముల రీసర్వే

విశాలాంధ్ర-రెంటచింతల : మండలంలో నెలకొన్న భూ సమస్యలన్నింటినీ పరిష్కరించే లక్ష్యంతో ప్రభుత్వం చేపట్టిన భూముల రీ సర్వే ప్రక్రియ వేగవంతంగా జరుగుతుందని, ప్రభుత్వ ఆదేశాల మేరకు

జరుగుతున్న భూ రీసర్వేను సకాలంలో పూర్తి చేయాలన్న లక్ష్యంతో మండల రెవెన్యూ యంత్రాంగం చర్యలు చేపట్టిందని గురజాల ఆర్డీవో జీవీ రమణకాంత్ రెడ్డి తెలిపారు. బుధవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో దామరపాడు, మిట్టగుడిపాడు గ్రామాలకు సంబంధించిన రికార్డ్ వెరిఫికేషన్‌ను పరిశీలించారు. అనంతరం రెంటాల పరిధిలోని విశ్రాంతపురంలో భూముల రీసర్వే పర్యవేక్షించారు. ఆర్డీవో వెంట తహశీల్దార్ పుల్లారావు, వీఆర్వో నాసరయ్య, సర్వేయర్ రాజా, రెవిన్యూ సిబ్బంది ఉన్నారు.

మతసామరస్యానికి ప్రతీక కడప దర్గా : మున్నా

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: కడప ఉరుసు ఎ ముబారక్ హజరత్ సూఫీ సార్ మస్త్ సాని ఛిల్లా కాష్ ఖ్వాజా సయ్యద్ షా అరిఫుల్ల హుసేని సందర్భంగా కడప దర్గా భక్తులు గుంటూరు నగరంలోని జైన్ హై స్కూల్ డైరెక్టర్ మొహమ్మద్ మున్నా కు బుధవారం ఉదయం సంగడిగుంట లోని జైన్ హైస్కూల్లో కలిసి ఆహ్వాన పత్రికను అందించారు. మహమ్మద్ మాట్లాడుతూ కుల మతాలకు అతీతంగా కడప దర్గా వద్ద జరిగే ఉరుసుకు రాష్ట్ర నలుమూలల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొంటారని అన్నారు. మతసామరస్యానికి ప్రతీకగా కడప దర్గా నిలుస్తుందని అన్నారు. భక్తుల పాలిట కొంగుబంగారంగా నిలిచే దర్గా మహత్యాలను కడప భక్తులు వివరించారు. అనంతరం జైన్ హై స్కూల్ డైరెక్టర్ మొహమ్మద్ మున్నా కు వారు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు.

అంగన్వాడీల సమ్మెకు టీడీపీ మద్దతు

: ఆచంట సునీత

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: డిసెంబర్ 8వ తేదీ నుండి అంగన్వాడీల సమ్మె పిలుపుకు తెలుగుదేశం పార్టీ తరపున మద్దతు తెలియజేస్తున్నా

మని రాష్ట్ర టీడీపీ అంగన్వాడీ, డ్వాక్రా సాధికారత అధ్యక్షురాలు ఆచంట సునీత అన్నారు. బుధవారం జిల్లా పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం జరిగింది. సునీత మాట్లాడుతూ అంగన్వాడీలపై రాజకీయ వేధింపులు ఎక్కువయ్యాయి. కారణాలు లేకుండానే అంగన్వాడీలను ఉద్యోగం నుంచి తొలగిస్తున్నారు. వేతనాల్లో కోతలు విధిస్తున్నారు. అనంతరం బాబు గెలుపుతో-డ్వాక్రా వెలుగు ప్లకార్డులను ఆవిష్కరించారు. సమావేశంలో జిల్లా అంగన్వాడీ డ్వాక్రా సాధికారత అధ్యక్షురాలు షేక్ జానీ బేగం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేంపాటి విజయలక్ష్మి, జిల్లా ప్రధాన కార్యదర్శి లామ్ నవమి, వాణి చౌదరి, రాధిక, రామినేని శశి, చెంబేటి మణికుమారి, ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

అంధుల కళ్లలో వెలుగు నింపుదాం

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ఆంధ్రప్రదేశ్‌లో విద్యను అభ్యసిస్తున్న, విద్యావంతులైన 10వేల మంది అంధుల జీవితంలో సమూల మార్పు

లు తెచ్చే అత్యాధునిక కళ్ళ జోళ్లను రాబోవు మూడు సంవత్సరాలలో అందిస్తామని రోటరీ ఇంటర్నేష నల్ మాజీ గవర్నర్ వడ్లమాని రవి పేర్కొన్నారు. శ్రీ షిరిడి సాయి దీనజన సేవా సమితి ఆధ్వర్యంలో బుధవారం స్థానిక బ్రాడీపేటలో నూతనంగా నిర్మించిన శ్రీ దాసిక రామారావు, వెంకటలక్ష్మి స్మారక భవనంలో అంధ విద్యార్థులకు అత్యాధునిక కళ్ళ అద్దాలను ఉచితంగా అందజేశారు. వడ్లమాని రవి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠ శాలల విద్యార్థుల కోసం 5లక్షల బల్లలను రోటరీ ఇంటర్నేషనల్ అందించినట్లు చెప్పారు. జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి మాట్లాడుతూ అంధ విద్యార్థుల జీవితంలో మార్పులు తీసుకు రావడానికి శ్రీ షిరిడి సాయి దీన జనసేవా సమితి కృషి శ్లాఘనీయమని కొనియాడారు. కార్య క్రమానికి శ్రీ షిరిడి సాయి దీనజన సేవా సమితి అధ్యక్షులు ఏ.పూర్ణచంద్రరావు అధ్యక్షత వహించారు. దుబాయిలో నివాసం ఉంటున్న శ్రీ సుంకు సత్యసాయి ప్రకాష్ ఆర్థికసహకారంతో అత్యాధునిక కళ్ళజోళ్ళ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు.

మట్టి ఖర్చులకు రూ.10 వేలు అందించిన లోకేష్

విశాలాంధ్ర-తాడేపల్లి : ఎంటీఎంసీ పరిధిలోని చిర్రావూరు గ్రామానికి చెందిన ఉనం రాజేష్ బుధవారం అనారోగ్యంతో కన్నుమూశారు. టీడీపీ చిర్రావూరు గ్రామ అధ్యక్షులు వీరిశెట్టి శ్రీనివాసరావు, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌కి తెలిపారు. వెంటనే నారా లోకేష్ స్పందించి గ్రామ పార్టీ అధ్యక్షులు విరిశెట్టి శ్రీనివాసరావు ద్వారా రూ.10 వేలు అందచేశారు.

బహిరంగ ప్రకటన

నాక్లయింట్లు అయిన గుంటూరు సిటీ, పిచుకలగుంట, అరండల్ పేట 13/3, డోర్.నెం.6-30-1/5/34 కాపురస్థులు 1) దూపాటి శివశంకరరావు, 2)దూపాటి అరుణ గార్ల సూచనల మేరకు యావన్మందికీ తెలియజేయునదేమనగా, ది:28-03-2005 మరియు ది.30-06-2018న నాక్లయింట్లు 1వ మరియు2వ వార్ల పేర్లతో రిజిస్టరు కాబడిన హక్కు విడుదల దస్తావేజు మరియు విక్రయ దస్తావేజు అనగా ద.నెం:1510/ 2005 మరియు 3712/2018 యస్.ఆర్.ఒ. పెదకాకాని నకు చెందిన ఆస్తులు అనగా గుంటూరు డి॥, పెదకాకాని సబ్.డి॥ & గ్రామం డి.నెం.832/2లో య.9-04సెంట్లు మింజుమలె డోర్.నెం. 10-29లో చ.గ.145-2లు మరియు ఉప్పలపాడు గ్రామ డి.నెం.158/సి, సబ్.డివిజన్ దాఖలా 158/సి2లో య.2-50 సెంట్లు ప్లాట్ నెం.8 బాపతు చ.గ.152-88లు దక్షిణపుదరి చ.గ. 76.44లు ఆస్తులకు చెందిన పై తెలిపిన ఒరిజినల్ దస్తావేజులను కవరులో పెట్టుకొని బైకుపై అరండల్‌పేట 9వ లైనులో జిరాక్స్ నిమిత్తం ది.18-11-2023న వెళ్ళి పని ముగించుకొని మరల ఇంటికి వచ్చు క్రమంలో సదరు పైతెలిపిన దస్తావేజు గల కవరు పోయినవి. ఆ చుట్టుపక్కల ఎంతవెతికినను, విచారించినను దొరకలేదు. కావున సదరు దస్తావేజులు గల కవరు ఎవరికైన దొరికిన యెడల నాకు గాని, నాక్లయింట్లుకు గాని అందజేసిన వారికి తగిన బహుమతి ఇవ్వబడును. అట్లు కాక సదరు దస్తావేజులను ఉపయోగించి ఏవిధమైన అన్యాక్రాంత ములు జరిపిన నాక్లయింట్లు తీసుకొను చట్టపరమైన సివిల్ & క్రిమినల్ చర్యలకు బాధ్యులు కాగలరని తెలియ జేయటమైనది.

నారదాసు వీర మణీంద్ర, అడ్వకేటు,
శ్రీనివాసరావుతోట, గుంటూరు, సెల్: 9885834560

బహిరంగ ప్రకటన

నాక్లయింట్ అయిన రెప్కో హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ తెనాలి వారి తరుపున బ్రాంచ్ మేనేజర్ గారి సంజాయిషీ ప్రకారం యావన్మందికీ తెలియ చేయునది ఏమనగా, ఈ దిగువ షెడ్యూల్ దాఖలా ఆస్తి గాజులవర్తి కృపాసాగర్ గారు ది:12-09-2023న దఖలు దస్తావేజు నెం:3089/2023 యస్.ఆర్.ఓ. దుగ్గిరాల ద్వారా గాజులవర్తి మస్తానమ్మ వగైరాలు వద్ద నుండి దఖలు పొంది సర్వహక్కులతో అనుభవించుచున్న ఆస్తిపై నాక్లయింట్‌ను ఋణము కోరకు సంప్రదించియున్నందున నాక్లయింట్ ఋణము మంజూరుచేసి యున్నారు. కావున షెడ్యూలు దాఖలా ఆస్తిపై ఎవరికైనా ఏవిధమైన అభ్యంతరం వగైరాలు వున్న యెడల నాకు గాని, నా క్లయింట్ గాని ఈ ప్రకటన వెలువడిన తేది నుండి వారం రోజులు లోగా లిఖిత పూర్వకం గా వ్రాతపూర్వకమైన ఆధారాలతో క్రింద చిరునామా కు సంప్రదించ వలెను. గడువు తదుపరి వచ్చిన అభ్యంతరములు నా క్లయింట్‌ను బైండుచేయ జాలవు, మరియు నిర్వివాద, నిష్పేచీ ఆస్తిగా భావించబడును.

షెడ్యూలు: గుంటూరు డి॥, దుగ్గిరాల సబ్.డి॥, కొలకలూరు గ్రామ పంచాయితీలోని, కొలకలూరు గ్రామం తాలూకు డి.నెం. 141-1, బ్లాక్ నెం.16 య.0-05సెంట్లు లేక చ.గ.242లు స్థలము,(దగ్గర డోర్.నెం.16-51) అందలి ఆర్.సి.సి. డాబా వగైరాలకు **హద్దులు. తూర్పు:** సర్కారు డొంక, లిం.99.5లు, **దక్షిణం:** కాకర్లమూడి నాగయ్య స్థలం, లిం.44లు, **పడమర:** గాజులవర్తి ఆంధ్రయ్య స్థలం, లిం.80లు, **ఉత్తరం:** లిం.18లు వెడల్పుగల పంచాయితీ బజారు, లిం.100లు.

K.L. KRANTHI CHAITANYA, Advocate.
Itha Nagar, Tenali, Guntur Dist. Cell:8790999098

గురుకుల పాఠశాలలో హెల్త్ క్యాంప్

విశాలాంధ్ర-నూజెండ్ల : ఉప్పలపాడులో గల డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో బుధవారం హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినిలకు హిమోగ్లోబిన్ రక్తపరీక్ష చేసి వీరిలో రక్తహీనత ఉన్న విద్యార్థులను గుర్తించి వారికి ప్రత్యేకంగా ఐరన్ టాబ్లెట్స్ అందజేశారు. ఈ కార్యక్రమం నూజెండ్ల

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ జీఎం కొండయ్య అధ్యక్షతన జరిగింది. కళాశాల ప్రిన్సిపల్ ఎన్‌వీ రమణమ్మ, వైస్ ప్రిన్సిపల్ ఎం.నాగేశ్వరమ్మ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థినిలు ఆరోగ్యంగా ఉండాలంటే ప్రతి విద్యార్థికి తగినంత రక్తం అవసరమని అన్నారు. దీని కోసం కలెక్టర్ బాలికల రక్తహీనత నియంత్రణ కార్యక్రమాన్ని చేపట్టారన్నారు. దీనిలో భాగంగా బంగారు తల్లి కార్డులను పంపిణీ చేయడం జరిగిందని, ఈ కార్డులలో బిడ్డ ఎత్తు, బరువు, హిమోగ్లోబిన్ ప్రతినెల పరీక్షించి కార్డ్‌లో నమోదు చేసి విద్యార్థి ఆరోగ్యాన్ని తెలుసుకొని వారికి కావలసిన న్యూట్రిషన్ ఫుడ్, ప్రతి గురువారం ఐరన్ ఫోలిక్ యాసిడ్ టాబ్లెట్స్ అందించడం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో సీహెచ్ఓ విమల కుమారి, లక్ష్మీనారాయణ, వరప్రసాద్, మరియమ్మ తదితరులు పాల్గొన్నారు.

పనులు గుర్తించాలి

విశాలాంధ్ర-దుర్గి : గ్రామాల్లో పనులు గుర్తించాలని జి.చిన్న వెంకటేశ్వర్లు ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్లను ఆదేశించారు. స్థానిక కార్యాలయంలో బుధవారం పనులు గుర్తింపుపై ఫీల్డ్ అసిస్టెంట్లతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పండ్ల తోటల సాగు పెంచాలని ఉన్నతాధికారులు నుంచి ఆదేశాలు వచ్చాయని, దానికను

గుణంగా పండ్ల తోటలు వేసే ఆసక్తి కరమైన రైతులను తప్పనిసరిగా గుర్తించాలన్నారు. చెక్ డ్యామ్, మినీ అమృత సరోవరం అంటే నీళ్ళు నిలబడే చోట కొత్త కుంటలు పనులు చేపట్టాలని సూచించారు. పల్లె వనాలు ప్రభుత్వ స్థలాల్లో అన్ని రకాల మొక్కలతో వనాలు ఏర్పాటు చేసే పనులు గుర్తించాలని, జరుగుతున్న పనులు ఎంత వరకు వచ్చాయని అడిగి తెలుసుకున్నారు. టీఏ మల్లికార్జున మాట్లాడుతూ ఫీల్డ్ అసిస్టెంట్లు అందరూ సెల్‌ఫోన్‌లో యాప్ డౌన్‌లోడ్ చేసుకుని డేటా అప్ డేట్ చేసుకోవాలని ఫీల్డ్ అసిస్టెంట్లకు సూచించారు. సరిహద్దు కందకాలు పనులు, వేజ్ పనులు, పొలంలో నీటికుంట పనులు, మీమీ గ్రామాల్లో ఎన్ని వాగులు ఉన్నాయో, అవి ఎక్కడ నుంచి వస్తున్నాయో గుర్తించటం వలన వాటిని వర్క్‌లుగా పెట్టుకోవచ్చని చెప్పారు.

కుల గణన సర్వే పక్కాగా నిర్వహించాలి

విశాలాంధ్ర-శావల్యాపురం : సామాజిక అభివృద్ధిలో కీలకమైన కులగణన సర్వేను సిబ్బంది ఇంటింటికి తిరుగుతూ పక్కాగా నిర్వహించాలని డీఎల్‌డీఓ మూలే వెంకటరెడ్డి అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో కులగణన సర్వేపై పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు, సచివాలయ సిబ్బందికి అవగాహన

కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ నెల 27 నుంచి డిసెంబరు 10 వరకు గ్రామ సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు ప్రతి ఇంటిని సందర్శించి ప్రజల కులం, ఉపకులం, కుటుంబ వివరాలు సేకరించాలనని, సేకరించిన వివరాలను ప్రభుత్వం ప్రత్యేకంగా రూపొందించిన యాప్‌లో నిక్షిప్తం చేయాలని తెలిపారు. ఎంపీడీఓ పేరుమీన శీతారామయ్య మాట్లాడుతూ కులగణన సర్వేలో ఎలాంటి తప్పులు లేకుండా ప్రభుత్వం ఇచ్చిన నిబంధనల ప్రకారం సిబ్బంది సర్వే పూర్తి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ షేక్ జాన్ సైదులు, ఈఓపీఆర్డీ సుగుణ పాల్గొన్నారు.

మంచి జరిగిందంటేనే ఓటెయ్యండి

విశాలాంధ్ర-రెంటచింతల : రెంటచింతల గ్రామంలో ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే అనే ప్రభుత్వ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. దివంగత మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. పార్టీ జెండాను ఆవిష్కరించారు. మండల పార్టీ అధ్యక్షుడు గొట్టం బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ కులమతాలకు, పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ఏకైక ప్రభుత్వం జగనన్న ప్రభుత్వం అని, అంతే కాకుండా మీ ఇంట్లో మంచి జరిగిందని మీకు అనిపిస్తేనే మాకు ఓటువేయండి అని అడిగే నాయకున్ని ఎప్పుడైనా చూసారా అని అన్నారు. ఎంపీపీ దాసరి చౌడేశ్వరీ మాట్లాడుతూ ప్రతి గృహానికి లబ్ధిచేకూరే విధంగా నవరత్నాలను తీసు కుని వచ్చి లంచాలకు తావు లేకుండా డీబీటీ పద్ధతి ద్వారా నేరుగా మహిళల ఖాతాలలోకి నగదు జమచేస్తున్నారని గుర్తు చేసారు. వలంటీర్లకు జగనన్న కిట్లను పంపిణీ చేశారు. వైస్ ఎంపీపీ ఏరువ శౌరెడ్డి, మాజీ జడ్పీటీసీ నవులూరి భాస్క రరెడ్డి, జీడీసీసీ మాజీ డైరెక్టర్ మద్దిరాల కృష్ణారెడ్డి, కొమ్మారెడ్డి మర్రెడ్డి, ఏరువ ప్రతాప్ రెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ పమ్మి సీతా రామిరెడ్డి, పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, **SAI PRASANNA BUDE**, (Old Name), W/o. **SRIKANTH THANNIRU**, R/o. Door No.5-103, Thanniru Vari Street, Opp Sivalayam, Lalupuram, Guntur - 522017,. Have changed my name to **THANNIRU SAI PRASANNA** (New Name),. Hereafter my name is known as **THANNIRU SAI PRASANNA** (New Name).

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు, మంగళగిరి

ఓ.ఎస్ నెం. 69/2022

సొల్ల ఇందిరా ప్రియదర్శిని -- ప్లెయింటిఫ్
మరియు
తలతోటి శ్రావణ్‌కుమార్ - డిఫెండెంట్స్

టు :
తలతోటి శ్రావణ్‌కుమార్, తండ్రి నూకబాబు, హిందూ, వయస్సు 43సం॥లు ప్లాటు నెం 606, మాప్లే, రెయిన్ ట్రీ పార్క్ - ఐ.జె.ఎమ్, నాగార్జున యూనివర్శిటి ఎదురు, నంబూరు, పెదకాకాని మండలం, గుంటూరు జిల్లా
ప్రతివాది

పై దావాలోని మీరు ప్రతివాది-1 గా ఉన్నారు. శ్రీ కోర్టు వారు మీకు దావా సమన్లు జారీ చేయగా అందుకొనక కాలయాపన చేయుచున్నందునవలన కోర్టు వారు పత్రికా ప్రకటన జారీ చేసియున్నారు. శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం ది. 03-01-2024న శ్రీ మంగళగిరి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టునందు వాయిదా ఉన్నది. కావున మీరు స్వయముగా గాని లేదా మీ ప్లీడరు గారు ద్వారా గాని హాజరు కావలసినదిగా తెలియజేయడమైనది.

వాయిదా తేది. 03-01-2024

ప్రత్తిపాటి నవజీవన్, న్యాయవాది,
ఎమ్.ఎ., ఎల్.ఎల్.బి., మంగళగిరి
సెల్ : 9989301351
తేది. 21.11.2023, స్థలము - మంగళగిరి

విశాలాంధ్ర పల్నాడు జిల్లా

స్కూలు గేమ్స్ జిల్లా జట్టుకు నిర్మలా స్కూల్ విద్యార్థులు

విశాలాంధ్ర వినుకొండ : అక్టోబర్ 30న గుంటూరు బ్రహ్మానందరెడ్డి స్టేడియంలో స్కూల్ గేమ్స్ జిల్లాస్థాయి అథ్లెటిక్ పోటీలు నిర్వహించారు. అందులో పాల్గొన్న నిర్మలా ఇంగ్లీషు మీడియం పాఠశాల విద్యార్థులలో 7వ తరగతి చదువుచున్న వెంకటరెడ్డి 100 మీటర్స్ పరుగు పందెంలో రెండవ స్థానం, 200 మీటర్స్ పరుగుపందెంలో మూడవ స్థానంలో నిలిచాడు. మరియు 9 వ తరగతి చదువుచున్న హర్షవర్ధన్ 100 మీటర్ల పరుగు పందెంలో మూడవస్థానం, 200 మీటర్స్‌లో మూడువ స్థానాన్ని సంపాదించాడు. అదేవిధంగా 9వ తరగతి చదువుతున్న ఎమ్.శివపార్వతి 800 మీటర్ల పరుగు పందెంలో మూడవ స్థానాన్ని కైవసం చేసుకుంది. 9 వ తరగతి చదువుచున్న జాహ్నవి 400 మీటర్స్ 4 వస్థానాన్ని దక్కించుకున్నది . అదే విధంగా ఈ నెల 23, 24, 25 తారీఖులలో జరిగే రాష్ట్ర స్థాయి అంజర్- 14 లో 7 వ తరగతి వి విద్యార్థి వెంకట్ రెడ్డి పల్నాడు. జిల్లా, నరసరావుపేటలోని కోడెల శివప్రసాద్ స్టేడియంలో పాల్గొంటాడని ప్రిన్సిపల్ ఎస్. రాణి గోవింద్ తెలియజేశారు. సుపీరియర్ సిస్టర్. కాస్పర్, సిస్టర్ బెనిడిక్టా, సిస్టర్ చిన్ని గుండపురెడ్డి క్రీడాకారులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో అథ్లెటిక్స్ కోచ్ డి.అశోక్, వ్యాయామ ఉపాధ్యాయులు బి. జోనా నాయక్, జి. వంశీ,ఏ శ్రీను, సైదమ్మ, మరియు ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొని క్రీడాకారులను అభినందించారు.

తప్పుడు కేసులు పెట్టిస్తున్న ఎమ్మెల్యే బొల్లా

లోక్ సత్తా నేత ఐరా మూర్తి

విశాలాంధ్ర వినుకొండ : ప్రజాస్వామ్య బద్ధంగా పౌర సమాజంలో జరుగుతున్న పాలన పరమైన సమస్యల పరిష్కారం కోసం ప్రయత్నిస్తున్న తనలాంటి వారిపై స్థానిక ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు తన యొక్క అపరిపక్వమైన పరిజ్ఞానంతో పోలీసు వారిని అడ్డుపెట్టుకొని నాపై తప్పుడు కేసులతో అణచివేయాలని చూస్తున్నారని లోక్ సత్తా రాష్ట్ర ఉపాధ్యక్షులు శావల్యాపురం మాజీ సర్పంచ్ జుజ్జూరి ఐరామూర్తి పేర్కొన్నారు. బుధవారం స్థానిక సిపిఎం కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ శావల్యాపురం మండల కేంద్రం జాతీయ రహదారి పక్కన బస్ షెల్టర్ ఆనుకొని ఉన్న పంచాయతీ మంచినీటి బావిని అక్రమంగా వైసిపి నాయకులు కూల్చివేసి చట్ట విరుద్ధంగా అక్రమ షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం చేశారని దీనిపై నేను గత రెండేళ్ల క్రితం ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లి అక్రమ నిర్మాణాన్ని నిలిపివేసి అక్కడ ప్రజలకు ఉపయోగపడే గ్రంథాలయాన్ని నిర్మించాలని కోరడం జరిగిందని ఐరామూర్తి తెలిపారు. కానీ ఎమ్మెల్యే వైసీపీ నాయకులకు వత్తాసు పలికి అక్రమ నిర్మాణాలను ప్రోత్సహించి వేగంగా నిర్మాణాలను చేయించగా దీనిపై అధికారులు అందరికీ ఫిర్యాదు చేసిన పట్టించుకోకపోవడంతో నేను న్యాయం కోసం హైకోర్టును ఆశ్రయించడం జరిగిందని వివరించారు. ఎమ్మెల్యే జీర్ణించుకోలేక నాపై కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారు. శావల్యాపురం పంచాయతీ కార్యదర్శి మహేందర్ ద్వారా నాపై తప్పుడు ఫిర్యాదు చేయించి పోలీసు వారితో అన్ని రకాలుగా వేధిస్తున్నారు. శావల్యాపురం ఎస్ఐ తిరుపతిరావు చట్ట విరుద్ధంగా స్టేషన్కు పిలిపించి నన్ను అవమాన పరుస్తూ మానవ హక్కులను ఉల్లంగిస్తూ, కేసు నమోదు చేయకుండానే దుర్భాషలాడి భౌతికంగా తనపై దాడి చేయబోయాడన్నారు. రూరల్ సీఐ సుధాకర్ అంతకుమించి ఇష్టానుసారంగా దుర్భాషలాడారు. నేను చేసిన నేరం ఏమిటో చెప్పాలని ప్రశ్నించగా ఎమ్మెల్యే బ్రహ్మనాయుడుకు వ్యతిరేకంగా వెళితే ఇలానే ఉంటుందని బెదిరించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజా సమస్యలపై పనిచేసే నాలాంటి వారి గొంతు నొక్కి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని తెలిపారు. సమావేశంలో శావల్యాపురం పంచాయతీ 6వార్డు సభ్యులు వేముల కోటి నారాయణ, పత్తిపాటి కోటిలింగం పాల్గొన్నారు.

ఫిట్ జి పోటీల్లో గీతమ్స్ విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర వినుకొండ : జాతీయస్థాయి ఫిట్ జి సంస్థ ఆధ్వర్యంలో గత నెల అక్టోబర్ 29వ తేదీన నిర్వహించిన పోటీలలో గీతమ్స్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. 10వ తరగతిలో శ్రీలేఖ, లీలాసాగర్, అఖిల్, యశ్వంత్ 9వ తరగతి నుండి హరినాగవర్ధన్ కీర్తన మేఘనా రెడ్డి 8వ తరగతి నుండి యశస్విని జగన్మోహన్ రెడ్డి మణికంఠ 7వ తరగతి నుండి షోయబ్ అన్సర్ వర్షిత, సాయి సుదీప్తి, 6వ తరగతి నుండి యస్విత, షారుఖ్, ఇష్రత్, దుష్యంత్, 5వ తరగతి నుండి ప్రతీక్, చేతన్, వెలుగొండా రెడ్డిలు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఫిట్ జి స్కాలర్షిప్‌కు ఎంపికయ్యారని ప్రిన్సిపల్ ఎం. కృష్ణవేణి తెలియజేశారు. జాతీయ స్థాయిలో ర్యాంకులు సాధించిన విద్యార్థినీ, విద్యార్థులకు పాఠశాల కరస్పాండెంట్ మాలపాటి కోటిరెడ్డి అభినందించారు.

వృద్ధులకు పండ్లు పంపిణీ

విశాలాంధ్ర వినుకొండ : స్థానిక వెల్లటూరు రోడ్డులోని గుమ్మడి వృద్ధాశ్రమాన్ని ఏపీఎస్ఆర్టీసీ గుంటూరు జోన్ 3, డిప్యూటీ చీఫ్ మెకానికల్ ఇంజనీర్ ఎన్. శ్రీనివాసరావు సందర్శించారు. వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ 'మానవసేవే మాధవసేవా' అని వృద్ధులను తల్లి దండ్రుల్లా చూసుకుంటున్న విధానం చాలా బాగుందని ఆశ్రమం నిర్వహణ, పరిశుభ్రత, మనసుకు హద్దుకున్నాయని ఆనందాన్ని వెలిబుచ్చారు. మా ఏపీఎస్ఆర్టీసీలో చిన్న ఉద్యోగి అయిన గుమ్మడి వెంకటేశ్వరరావు ఇటువంటి సేవా కార్యక్రమాలు చేయడం మాకు ఎంతో గర్వకారణం అని అన్నారు. అన్నదానానికి తన వంతు ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎస్ఆర్టీసీ ఎస్.డి.ఐ కొమ్మలపాటి రమేష్, గుమ్మడి, వృద్ధులు పాల్గొన్నారు.

ఓటర్ల జాబితా పరిశీలన

విశాలాంధ్ర-నాదెండ్ల: చిలకలూరిపేట నియోజకవర్గం నాదెండ్ల మండలం సాతులూరు గ్రామ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నాదెండ్ల మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బండారుపల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో మండలంలోని అన్ని గ్రామాల్లో ఓటర్ లిస్టుల వెరిఫికేషన్ చేశారు. ఈ సందర్భంగా బండారుపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ఏ విధంగా అయినా గెలవాలనే ఉద్దేశంతో అవినీతితో పుట్టిన వైఎస్ఆర్సిపి పార్టీ దొంగ ఓట్లని చేర్చే కార్యక్రమం చేపట్టింది కాబట్టి ప్రతి ఒక్కళ్ళు గ్రామస్థాయిలో ఓటర్ లిస్టుపై ప్రత్యేక దృష్టి సారించి దొంగ ఓట్లు ఏమైనా ఉంటే వాటిని బీఎల్‌వోల దృష్టికి తీసుకెళ్లాల్సిందిగా కోరారు అలానే అర్హులుగా ఉండి ఎవరైనా ఓటు చేర్చకపోతే అలాంటి వారిని గుర్తించి వారికి ఓటు హక్కు వచ్చే విధంగా ఫామ్ సిక్స్ లు పెట్టించవలసిందిగా కోరారు ఈ కార్యక్రమంలో నాదెండ్ల మండలంలోని అన్ని గ్రామాల తెలుగుదేశం పార్టీ నాయకులు యూనిట్ ఇన్చార్జీలు పాల్గొన్నారు.

వికసిత్ భారత్ సంకల్ప యాత్రను విజయవంతం చేయాలి

కలెక్టర్ లోతేటి శివ శంకర్

విశాలాంధ్ర-నరసరావుపేట: జిల్లాలో ఈ నెల 26వ తేది నుండి జనవరి 26, 2024 వరకు నిర్వహించనున్న వికసిత్ భారత్ సంకల్ప యాత్రను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ లోతేటి శివ శంకర్ సంబంధిత మండల అధికారులను కోరారు. బుధవారం స్థానిక కలెక్టర్ కార్యాలయములోని యస్.ఆర్.శంకరన్ వీడియో కాన్ఫరెన్సు హాలు నుండి మండల మునిసిపల్ కమీషనర్లు, మండల అధికారులతో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర పై ముందస్తు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాకు 4 ఐ.ఈ.సి వాహనాలు రానున్నయన్నారు. జిల్లా నోడల అధికారులు సూచించిన రూట్ మ్యాప్ ఆధారంగా అన్ని గ్రామపంచాయతీలలో వంద శాతం పూర్తి చేయాలన్నారు. వాహనాలకు స్వాగతం పలకడం, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహి ంచాలన్నారు. అంతే కాకుండా కేంద్ర ప్రభుత్వ పథకాల లబ్ది దారులతో వారి అనుభవాని తెలియపరిచేల ప్రసం గాలు నిర్వహించాలన్నారు. సదరు కార్యక్రమ ఫోటోలను, వీడియోలను తప్పనిసరిగా సూచించిన మొబైల్ యాప్‌లో ఎప్పటికప్పుడు అప్ లోడ్ చేయలన్నారు. మండల టీములలో ప్రతి వోక్కరికి ఒక్కొక్క విధిని కేటాయించి ఆయా పనులు వారికి అప్పగించేలా ఉత్తర్వులు జారీ చేయాలన్నారు. పండుగ వాతావరణంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు. అర్హత ఉంది కేంద్ర ప్రభుత్వ పథకాలు అందని వారిని గుర్తించి వారికి పథకాలు అమలు అయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు.

బీఎల్వోలు ఓటర్ల చేర్పులు, తొలగింపుల రిజిస్టర్ అమలు చేయాలి

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: ప్రతి బిఎల్ఓ తప్పనిసరిగా ఓటర్ల చేర్పులు, తొలగింపుల రిజిస్టర్ మెయిన్టెన్ చేయాలని, ఎన్నికల విధుల్లో నిర్లక్ష్యంగా ఉంటే కఠిన చర్యలు తప్పవని నగర కమిషనర్, తూర్పు నియోజకవర్గ ఈఆర్ఓ కీర్తి చేకూరి స్పష్టం చేశారు. బుధవారం కమిషనర్ క్యాంప్ కార్యాలయంలో ఎన్నికల విభాగ విధుల నిర్వహణపై ఏఈఆర్ఓలతో సమీక్షా సమావేశం జరిగింది. కమిషనర్ మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు క్షేత్ర స్థాయిలో ఓట్ల చేర్పులు, తొలగింపులకు, 17-18 ఏళ్ల ప్రోస్పెక్టివ్ వివరాలు, షెల్టర్ లెస్ ఓటర్ల వివరాలకు సంబందించిన రిజిస్టర్ తప్పనిసరిగా మెయిన్టెన్ చేయాలన్నారు. ఒక్కరికే రెండు ప్రాంతాల్లో ఓట్లు ఉన్నవారికి పియస్సి/డియస్సీ, ఫార్మేట్-ఏ ద్వారా రిజిస్టర్ పోస్ట్ చేయాలన్నారు. ఓటర్ల నుండి వచ్చిన కన్ఫర్మేషన్ లెటర్ ద్వారా సరి చేయాలని, సదరు వివరాలను ఏఈఆర్ఓలు ప్రత్యేక శ్రద్ధతో పరిశీలించాలని స్పష్టం చేశారు. రాజకీయ పార్టీల నుండి, ప్రజల నుండి అందిన ఫారాలను ఎప్పటికప్పుడు ఆన్ లైన్ ద్వారా పరిష్కరించాలన్నారు. సూపర్వైజరి అధికారులు తమ పరిధిలోని బిఎల్ఓలతో సమన్వయం చేసుకుంటూ ఎన్నికల విధుల్లో ఉండాలన్నారు. సమావేశంలో పశ్చిమ ఈఆర్ఓ, అదనపు కమిషనర్ కె.లక్ష్మీ శివ జ్యోతి, ఏఈఆర్ఓలు, డిప్యూటీ కమిషనర్లు సిహెచ్.శ్రీనివాస్, బి.శ్రీని వాసరావు, సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, సూపరిండెంట్లు సాంబశివరావు, పద్మ పాల్గొన్నారు.

ప్రజల ప్రాణాలతో చెలగాటం వద్దు

విశాలాంధ్ర-గుంటూరు : బీజేపీ జిల్లా అధ్యక్షులు వనమా నరేంద్ర కుమార్ ఆధ్వర్యంలో నగరంలోని రోడ్ల దుస్థితిపై బుధవారం నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం స్థానిక పట్నంబజార్ పెట్రోల్ బంకు రోడ్డు వద్ద ఉన్న గుంతల రోడ్డు మీదుగా ర్యాలీగా వెళ్లి నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ శివ జ్యోతిని కలిసి వినతిపత్రం అందజేశారు. వనమా నరేంద్ర మాట్లాడుతూ గుంటూరు నగరంలోని రోడ్లన్నీ గుంతలమయం, గోతుల మయంగా మారాయని, రహదారులు పూర్తిగా పాడై పోయి ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిట్రా శివన్నారాయణ, చరక కుమార్ గౌడ్, చెరుకూరి తిరుపతిరావు, వైవీ సుబ్బారావు, పద్మనాభం, సుగుణ, మార్తా నరేంద్ర, చంద్రశేఖర్ గుప్తా పాల్గొన్నారు.

రోడ్డు మరమ్మతులు పరిశీలించిన టీడీపీ శ్రేణులు

విశాలాంధ్ర-పొన్నూరు: పొన్నూరు పట్టణంలోని 3వ వార్డులో జరుగుతున్న సిసి రోడ్డు నిర్మాణ పనులను బుధవారం పట్టణ టీడీపీ శ్రేణులు పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ నిబంధనలు ప్రకారం 10 అంగుళాల మందాన రోడ్డు వేయవలసి ఉండగా గతంలో కిలారి వెంకట రోశయ్య బినామీ కాంట్రాక్టర్ 6 అంగుళాలు రోడ్డు వేయడం జరిగింది. కొంతకాలానికే రోడ్డు శిథిలమై పోయింది. ఈ నేపథ్యంలో గత వారం మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ సారథ్యంలో ఆందోళన చేపట్టటం జరిగిందని మున్సిపల్ అధికారుల ఆదేశాల మేరకు సిసి రోడ్డు మరమ్మత్తులు చేస్తున్నారని తెలిపారు. ఎమ్మెల్యే కిలారి అండదండలు ఉన్నాయని ఏం చేసినా అడిగేవాళ్లు లేరని గతంలో ఇసుక బదులు డస్ట్ వాడటం మూలాన రోడ్లు నాసిరకంగా మారిందని ఆరోపించారు. వైసీపీ పాలనలో అవినీతికి నిదర్శనం పొన్నూరు పట్టణంలోని సిసి రోడ్డేనని అన్నారు. కార్యక్రమంలో పొన్నూరు పట్టణ, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పఠాన్ అహ్మద్ ఖాన్, బండ్లమూడి బాబురావు, పొన్నూరు నియోజకవర్గం మైనార్టీ , ఎస్సీ సెల్ అధ్యక్షులు పఠాన్ ఫిరోజ్ ఖాన్, ఎద్దు సోంబాబు, నియోజకవర్గ పోల్ మేనేజ్మెంట్ కోఆర్డినేటర్ మాదాల వెంకటేశ్వరరావు, బొర్రు రామారావు, తానికొండ లక్ష్మి నారాయణ చౌదరి, అనిశెట్టి వీరబాబు, శిలార్ బాషా తదితరులు పాల్గొన్నారు.

9వ వార్డులో చర్చి నిర్మాణానికి శంకుస్థాపన

విశాలాంధ్ర-మాచర్ల : దళితుల సంక్షేమానికి వైసీపీ ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని 9వ వార్డులో జీవముగల దేవుని ప్రార్థన మందిరం చర్చి నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వంలో దళితులు అన్ని రకాలుగా అభివృద్ధి చెందారన్నారు. దళిత కాలనీలలో గతంలో ఎన్నడూ లేని విధంగా కోట్లాది రూపాయలు వెచ్చించి మౌలిక వసతులను కల్పించడం జరిగిందన్నారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో కమ్యూనిటీ హాల్స్‌తో పాటు ప్రార్థన మందిరాలకు తమ వంతు సహాయ సహకారాలు అందించడం జరిగిందన్నారు. ఈ క్రమంలోనే 9వ వార్డు ప్రార్థనా మందిరానికి ఆర్థిక సహాయం చేసినట్టు ఆయన పేర్కొన్నారు. పేదల సంక్షేమమే లక్ష్యంగా పాలనతో ముందుకు నడుస్తున్న సీఎం జగన్‌మోహన్ రెడ్డిని రానున్న ఎన్నికల్లో తిరిగి ముఖ్యమంత్రిని చేసేలా అందరం కలిసికట్టుగా పనిచేయాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మాచర్ల చిన్న ఏసోబు, వార్డ్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గణిత బ్రహ్మ లక్కోజి సంజీవరాయ శర్మ జయంతి వేడుకలు

విశాలాంధ్ర-పొన్నూరు : గణిత బ్రహ్మ లకోజి సంజీవరాయ శర్మ జయంతి వేడుకలు ఆంధ్రప్రదేశ్ గణిత ఫోరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో బుధవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ఘనంగా జరిగాయి. సంజీవరాయ శర్మ చిత్ర పటానికి గణిత ఉపాధ్యాయులు, తదితరులు పూల మాలలు వేసి నివాళులర్పించారు. పలువురు మాట్లాడుతూ పుట్టుకతోటే కళ్ళ లేకపోయినా గణితంలో తన ప్రతిభను కనబరిచిన లకోజీ సంజీవరాయ శర్మ అందరికీ ఆదర్శనీయుడు అని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జె. శివలక్ష్మి, ఉపాధ్యా యులు జి శివరామకృష్ణ, తాత సాంబశివరావు, ఆర్.వెంకట్రావు, ఎం.వెంకయ్య, రోటరీ క్లబ్ అధ్యక్షులు బండారుపల్లి శ్రీనివాసరావు, సెక్రెటరీ బి.రామారావు, సీనియర్ రోటరీ సభ్యులు పాములపాటి రవీంద్రనాథ్, గోగినేని రాధాకృష్ణ, వెలగా వెంకటేశ్వరరావు, జీఎంఎస్ గుప్తా, శివరామకృష్ణ, శ్రీనివాస్, ఎన్.మేఘనాథ్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

విశాలాంధ్ర-వెల్దుర్తి: మండల పరిధిలోని ఉప్పలపాడు గ్రామ జాతీయ ప్రధాన రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మరణించాడు. వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన షేక్ సైదా (45) పొలం పనుల కోసం గ్రామం నుండి రోడ్డుపైకి వస్తుండగా మాచర్ల నుండి ఎర్రగొండపాలెం వైపు వెళుతున్న ఇన్నోవా వాహనం ఢీకొనడంతో సైదా అక్కడికక్కడే మరణించాడు. మృతుడు సైదాకు భార్య హుసేన్ బి, కొడుకు, కూతురు ఉన్నారు. సైదా అకాల మరణంతో గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి. మృతుడి కుటుంబాన్ని స్థానిక శాసనసభ్యులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి పరామర్శించి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మాచర్ల ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ఈ మేరకు ఎస్సై శ్రీహరి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

విశాలాంధ్ర-పొన్నూరు: పొన్నూరు మండలం చింతలపూడి గ్రామానికి చెందిన షేక్ రజియా ఖాన్(73) మంగళవారం పనుల నిమిత్తం ద్విచక్ర వాహనంపై పొన్నూరు వస్తుండగా జిబిసి రోడ్డుపై ఎదురుగా వస్తున్న వాహనం ఢీకొని తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రున్ని హుటాహుటిన పొన్నూరు ప్రైవేట్ వైద్యశాలకు తరలించారు. బుధవారం తెల్లవారుజామున మృతి చెందినట్లు బంధువులు తెలిపారు. రూరల్ పోలీసులు కేసు నమోదు చేశారు.

దీక్షాపరులకు చద్ది ఏర్పాటు

విశాలాంధ్ర-గుంటూరు : గుంటూరు నగరంలోని నెహ్రూనగర్ మెయిన్ రోడ్‌లో గల కోదండరామాలయం స్వామి దేవాలయంలో వేద సీడ్స్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ పి.చంద్రశేఖర్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తులసి ధర్మచరణ్‌ల సహకారంతో దీక్ష స్వీకరించిన స్వాములకు ఆలయ ధర్మకర్త ఆళ్ళ శ్రీనివాసరావు చద్ది కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. బుధవారం మొదటిరోజు కావడంతో అయ్యప్ప స్వామి చిత్రపటానికి ప్రత్యేక పూజలు నిర్వహించి, మహా నైవేద్యం సమర్పించి దీక్ష స్వీకరించిన స్వాములకు చద్దిని వడ్డించారు. నెహ్రూనగర్ పరిసర ప్రాంతాల్లో నివసించే దీక్షాపరులు ప్రతిరోజు ఈ అన్నదాన కార్యక్రమంలో పాల్గొనాలని ఆళ్ళ శ్రీనివాసరావు కోరారు. ఈ కార్యక్రమంలో బండి రామప్రభు, దేగల వెంకట్రావు, ఇంకోళ్ళు శంకరరావు, పులికొండ భాస్కరరావు, చెన్ను రవికుమార్, తోట అనిల్, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్లకు ఖాకీ చొక్కాల పంపిణీ

విశాలాంధ్ర-గుంటూరు : ఎస్ఎం చారిటబుల్ ఫౌండేషన్ చైర్మన్, గుంటూరు తూర్పు నియోజవర్గ టీడీపీ నాయకులు సయ్యద్ ముజీబ్ ఆధ్వర్యంలో బుధవారం బస్‌స్టాండ్ రోడ్‌లోని ఆయన కార్యాలయం వద్ద మొదటి విడతగా సుమారు 250 మంది ఆటో డ్రైవర్లకు ఖాకీ చొక్కాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సయ్యద్ ముజీబ్ మాట్లాడుతూ గుంటూరు నగరం వాణిజ్యానికి కేంద్ర బిందువని ప్రయాణికులు, చిరువ్యాపారస్తులు, మహిళలు, విద్యార్థులను తమ గమ్యస్థానానికి క్షేమంగా చేర్చే రవాణా జీవనాడి ఆటో రిక్షా డ్రైవర్లని అన్నారు. అందరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, ట్రాఫిక్‌కు అంతరాయం కలుగకుండా ప్రయాణికులను క్షేమంగా తమ గమ్యానికి చేర్చాలని కోరారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గుంటూరు నగర ఉపాధ్యక్షులు ఫిరోజ్, ఆటో యూనియన్ ప్రెసిడెంట్ జన్, రిజ్వన్, షఫీ, మున్న, కనకారావు, రవి, ఖాజా, సమీర్, టీడీపీ అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఓటర్ల జాబితా స్పెషల్ సమ్మరీ రివిజన్ 2024పై కలెక్టర్ సమావేశం

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: జిల్లాలో ఓటర్ల జాబితాలో ఉన్న ఫోటో సిమిలర్ ఎంట్రీలు (పీఎస్ఈ),డెమాగ్రాఫిక్ సిమిలర్ ఎంట్రీలు (డీఎస్ఈ)లు ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారమే పరిశీలించి, పరిష్కరించటం జరుగుతుందని జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. బుధవారం మధ్యాహ్నం కలెక్టరేట్‌లోని వీసీ సమావేశ మందిరంలో కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి, సంయుక్త కలెక్టర్ రాజకుమారి, కమిషనర్ కీర్తి చేకూరి, తెనాలి సబ్ కలెక్టర్ గీతాంజలి శర్మ, జిల్లా రెవెన్యూ అధికారి చంద్రశేఖర రావుతో కలసి ఓటర్ల జాబితా స్పెషల్ సమ్మరీ రివిజన్ 2024 పై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఈఆర్వోలు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు ఎ రవిందరరావు, లక్ష్మీకుమారి, ఆర్డీవో శ్రీకర్, అదనపు కమిషనర్ కె లక్ష్మీ శివజ్యోతి, డీఆర్డీఏ పీడీ హరిహరనాథ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఆలయ ప్రతిష్ఠ

విశాలాంధ్ర-రెంటచింతల: మండలంలోని రెంటాలలో బుధవారం ఆంజనేయస్వామి ఆలయ ప్రతిష్ఠా కార్యక్రమం జరిగింది. తిరుపతి దేవస్థానం అందజేసిన విగ్రహాన్ని మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి వేద పండితుల సమక్షంలో ఆవిష్కరించారు. ఆలయాన్ని సుమారు రూ.3లక్షల వ్యయంతో నిర్మించినట్లు కమిటీ చైర్మన్ జక్కిరెడ్డి లచ్చిరెడ్డి వెల్లడించారు. కార్యక్రమంలో పల్నాడు జిల్లా జెసిఎస్ కన్వీనర్ మోర్తల ఉమామహేశ్వరరెడ్డి, పేరం సీతారెడ్డి, మండల జెసిఎస్ కన్వీనర్ పమ్మి సీతారామి రెడ్డి, మద్దిరాల కృష్ణారెడ్డి, కొమ్మారెడ్డి మర్రెడ్డి, ఏరువ ప్రతాప్ రెడ్డి, మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు పలువురు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు శావల్యాపురం జడ్పీ విద్యార్థుల ఎంపిక

విశాలాంధ్ర-శావల్యాపురం: ఉమ్మడి గుంటూరు జిల్లా మహిళల సీనియర్ బాల్ బ్యాడ్మింటన్ క్రీడా పోటీలలో శావల్యాపురం జడ్పీ పాఠశాలకు చెందిన పలువురు విద్యార్థులు అత్యున్నత ప్రతిభ కనబరచి రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించినట్లు పాఠశాల హెచ్ఎం బొడ్డపాటి విజయలక్ష్మి తెలిపారు. మండలంలోని స్థానిక జడ్పీ పాఠశాలలో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులకు అభినందన సభ బుధవారం నిర్వహించారు. పిడి రాగుల రాధాకృష్ణ మూర్తి మాట్లాడుతూ అనంతపురం జిల్లాలో ఈనెల 8వ తేనుండి 10వ తేది వరకు జరిగే రాష్ట్ర స్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలలో సమీర, కావ్య, దివ్య, బసవరాణి, లుథియా, స్రవంతి, దేవమణి విద్యార్థులు పాల్గొంటారని తెలిపారు. రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు ఎంపికైన విద్యార్థులను పిఎంసి చైర్మన్ ముట్లూరి ప్రసాద్, ఉపాధ్యాయులు భువనేశ్వరి, సుభాష్ చంద్ర రెడ్డి, నాగేశ్వరరావు, శ్రీనివాసరాజు నిర్మల, సురేష్, విమల కుమారి, అబ్దుల్లా, రవి ఉన్నారు.

పదోన్నతిపై వెళుతున్న జడ్జిలకు సత్కారం

విశాలాంధ్ర-పొన్నూరు: పదోన్నతితో బదిలీ అవుతున్న పొన్నూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎం సత్యకుమారి, అడిషనల్ జూనియర్ జడ్జి షేక్ షరీఫ్ లను బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా సత్కరించి వీడ్కోలు శుభాకాంక్షలు తెలిపారు. పొన్నూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జిగా పనిచేస్తున్న ఎం సత్యకుమారి సీనియర్ సివిల్ జడ్జిగా పదోన్నతి పొంది విజయవాడ కోర్టుకు బదిలీ కాగా, అడిషనల్ జూనియర్ జడ్జిగా పనిచేస్తున్న షేక్ షరీఫ్ సీనియర్ సివిల్ జడ్జిగా పదోన్నతి పొంది తెనాలి కోర్టుకు బదిలీ అయ్యారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు నక్కల వర్ధన్ రావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పొన్నూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి మాట్లాడుతూ పొన్నూరు కోర్టులో పనిచేయడం తనకు సంతృప్తిని కలిగించిందన్నారు. బార్ అసోసియేషన్ సభ్యులు అందించిన తోడ్పాటును ఆమె కొనియాడారు. అడిషనల్ జూనియర్ జడ్జి షేక్ షరీఫ్ మాట్లాడుతూ పొన్నూరులో పనిచేయడం తనకు సంతృప్తిని కలిగించిందన్నారు. సీనియర్ సివిల్ జడ్జిగా మెరుగైన న్యాయ సేవలు అందించేందుకు కృషి చేస్తానన్నారు. లోక్ అదాలత్ అధ్యక్షులు నక్కల వర్ధన్ రావు, సీనియర్ అడ్వకేట్లు జయరాజ్, మక్బూల్ బేగ్, వట్టికూటి లీలా ప్రసాద్, షేక్ బాజీ సాహెబ్, తూమాటి రమేష్, డీకే, కోర్టు గుమస్తాలు, మండల న్యాయ సేవాధికార సంస్థ ప్రతినిధి నాగ వెంకట సాయి కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

జాతీయ ఫార్మశి వారోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : స్థానిక అమరావతిరోడ్డులో ఉన్న హిందూ ఫార్మశి కళాశాలలో 62వ జాతీయ ఫార్మశీ వారోత్సవ వేడుకలు ఘనంగా జరుగుతున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎంవీ నాగభూషణం తెలిపారు. ఈ మేరకు కళాశాల గ్రంథాలయంలో షా బుక్ హౌస్ ప్రైవేట్ లిమిటెడ్ ఎగ్జిక్యూటీవ్ జి.సురేష్‌బాబు సహకారంతో ఫార్మశీ పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేశారు. అధ్యాపకులు, విద్యార్థులు పుస్తక ప్రదర్శనను సందర్శించారు. లియో గ్లోబల్ ఓవర్సీస్ ఎడ్యుకేషన్ కన్సల్టెన్సీ సహకారంతో విదేశీ విద్యపై అవగాహన కార్యక్రమంలో యూఎస్ఎ, కెనడా, యూకే దేశాలలో ఉన్నత విద్యను అభ్యసించటానికి అవసరమైన అర్హతలను గురించి తెలియజేశారు. వారు విద్యార్థులకు ఐఎస్ఎల్ ఈటీఎస్ ట్రెనింగ్ ఉచితంగా ఇస్తున్నట్లు పేర్కొన్నారు. కళాశాల చైర్మన్ జూపూడి రంగరాజు, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ ఎస్. మధుసూధనరావు, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కె.రవికుమార్, ఫార్మా.డి డైరెక్టర్ డాక్టర్ పి.సీతారామయ్య వివిధ డిపార్ట్‌మెంట్‌ల విభాగాధిపతులు డాక్టర్ ఎ.సీతాదేవి, డాక్టర్ నాగరాజు, లైబ్రేరియన్ గుండా సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

కర్ణాటక గవర్నర్‌ను కలిసిన స్పేస్ క్లబ్ విద్యార్థులు

విశాలాంధ్ర-గుంటూరు : చిల్డ్రన్స్ డే ను పురస్కరించుకుని ఆంధ్ర, కర్ణాటకకు చెందిన చిల్డ్రన్ స్పేస్ క్లబ్ ఆఫ్ ఇండియా విద్యార్థులు ఇటీవల కర్ణాటక గవర్నర్ జహ్లాట్‌ను కలిసినట్లు క్లబ్ వ్యవస్థాపకులు జి.శాంత మూర్తి ఒక ప్రకటనలో తెలిపారు. వివిధ రంగాలలో వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు కనబరచిన ప్రతిభను గుర్తించి కర్ణాటక రాష్ట్ర గవర్నర్ విజిట్‌కు తమ విద్యార్థులను ఎంపిక చేసినట్లు చెప్పారు. కర్ణాటక చిల్డ్రన్ స్పేస్ క్లబ్ ఆఫ్ ఇండియా కోఆర్డినేటర్ వాసంతి ఆధ్వర్యంలో విద్యార్థులు గవర్నర్‌ను కలిసినట్లు వెల్లడించారు. గత 15 సంవత్సరాల నుంచి గ్రామీణ, పట్టణ విద్యార్థులకు అంతరిక్ష విజ్ఞానంపై అనేక సదస్సులు, సెమినార్‌లు, టాలెంట్ టెస్టులు, క్విజ్, ఫైనల్ డాక్యుమెంటరీ ప్రదర్శించడం వంటి కార్యక్రమాలను తమ క్లబ్ చేస్తుందని వివరించారు. చిల్డ్రన్ స్పేస్ క్లబ్ ఆఫ్ ఇండియా చేస్తున్న కృషిని గవర్నర్ అభినందించినట్లు తెలిపారు. విద్యార్థులలో ఉన్న సృజనాత్మక భావాలను వెలికి తీయడంలో స్పేస్ క్లబ్ కృషి చేస్తోందని వాసంతి అన్నారు.

ఈద్గాను కూలగొట్టి ఆక్రమణలకు ప్రయత్నిస్తున్నారన్నది అవాస్తవం

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : గుంటూరు నగరంలో ఎంతో చారిత్రాత్మకమైన నగరంపాలెం ఈద్గాను కూలగొట్టి ఆక్రమణకు ప్రయత్నిస్తున్నారని గత కొన్ని రోజులుగా ప్రతిపక్షాలు, సోషల్ మీడియాలో వాస్తవానికి విరుద్ధంగా ప్రచారం చేయడం తగదని గుంటూరు జిల్లా వక్ఫ్‌బోర్డ్ కమిటీ ఉపాధ్యక్షులు స్టార్ మస్తాన్, జాయింట్ సెక్రటరీ షేక్ సుభాని సూచించారు. ఈ మేరకు బుధవారం వారు ముస్లిం పెద్దలతో కలిసి ఈద్గా ప్రాంతాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా స్టార్ మస్తాన్ మాట్లాడుతూ ఈద్గాలు, మసీదులు, దర్గాలు వక్ఫ్‌బోర్డ్ పరిధిలో ఉంటాయని, అలాంటి గుంటూరులోని 100 సంవత్సరాల చరిత్ర గల ఈద్గాను కూలగొట్టి ప్రైవేటు వ్యక్తులకు కేటాయిస్తారని ప్రచారం చేయడం వాస్తవంగా కాదన్నారు. తాతల తరాల నుంచి రంజాన్, బక్రీద్, నమాజ్‌ను ఈ ఈద్గా వద్దనే చేసుకోవడం ఆనవాయితీగా వస్తున్న నేపథ్యంలో అల్లా ఆస్తిపై ప్రతిపక్షాలు, సోషల్ మీడియాలో రాద్ధాంతం చేయడం మంచిది కాదని హితవు పలికారు. ఇక్కడ అన్ని పార్టీలు చెందిన ముస్లిం నాయకులతో పాటు ముస్లిం సోదరులందరూ నమాజ్ చేసుకోవడం జరుగుతున్న నేపథ్యంలో నగరంపాలెంలో ఉన్న ఈద్గా విషయంలో రాజకీయం చేయొద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం నాయకులు ఎల్ఐసి వలి, మార్కెట్ జాని, మౌలాలి, యాసిన్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటి లింకు డాక్యుమెంట్లు పోయినవి

జగన్నాథం శ్రీనివాసరావు, తండ్రి కోటయ్య అను నేను పల్నాడు జిల్లా, గురజాల మండలం, గురజాల నివాసినై యున్నాను. అయితే నేను హక్కుదారుడినై ఉన్న D.NO : 474A/1997గా కలిగిన ఇంటి లింకు డాక్యుమెంట్లు గత నెల 25వ తేదీన ఆటోలో ఇంటికి వెళుతుండగా కనిపించకుండా పోయినవి. ఎవరికైనా దొరికిన యెడల సెల్ : 6301295275 నెంబర్‌కు తెలియజేయగలరు.

AP 10th క్లాస్ సర్టిఫికేట్ పోయినది

మండపాటి షీబా, తండ్రి వెంకటేశ్వర్లు అను నేను పల్నాడు జిల్లా, చిలకలూరిపేట మండలం, మురికిపూడి గ్రామ నివాసినై యున్నాను. అయితే ఈ నెల 13న మా స్వగ్రామమైన మురికిపూడి నుండి బొప్పూడి గుడికి ఆటోలో వెళుతుండగా నాకు సంబంధించిన 10th క్లాస్ సర్టిఫికేట్ రిజిస్ట్రేషన్ నెం: 1714116020 కనిపించ కుండా పోయినది. ఎవరికైనా దొరికిన యెడల సెల్ నెం. 9989435050కు తెలియ జేయగలరు.

పబ్లిక్ నోటీసు

నా క్లయింటు వల్లెపు రమణమ్మ, W/o. బాలయ్య, R/o.దేసువుకొండ గ్రామం, అద్దంకి మండలం, బాపట్ల జిల్లా అను వారి నుండి తగు సమాచారం పొంది యావన్మందికి తెలియజేయునది ఏమనగా,

నా క్లయింటు తన దిగువ షెడ్యూలు దాఖలా ఖాళీ స్థలం యొక్క ఒరిజినల్ దస్తావేజు, లింక్ దస్తావేజులు మరియు తహసీల్దార్, వినుకొండ వారు ది.04.06.1982 మంజూరు చేసిన D.K.1196/1991 గల ఇంటి నివేశస్థల పట్టా ఫోటోస్టాట్ కాపీలు పొందుటకు తీసుకెళ్ళు క్రమములో వినుకొండ పట్టణంలోని బస్-స్టాండ్ సెంటర్ వద్ద ది.10.11.2023 వ పోగొట్టుకోవడమైనది. నా క్లయింటు సదరు దస్తావేజులు మరియు పట్టాను ఎంత వెతికినను దొరికియుండలేదు. కావున ఈ పబ్లిక్ నోటీసు ద్వారా యావన్మందికి తెలియజేయునది ఏమనగా సదరు పై చెప్పబడిన దస్తావేజులు మరియు పట్టా ఎవరికైన దొరికిన యెడల ఈ నోటీసు తేది నుండి ఏడు రోజులలోపు నా క్లయింటును వారి మొబైల్ (9948276441) ద్వారా సంప్రదించికాని లేక ఈ క్రింది చిరునామాలో సంప్రదించి అయిన ఇవ్వవలసిందిగా కోరడమైనది.

షెడ్యూలు

వినుకొండ మునిసిపాలిటీ, వినుకొండ గ్రామ డి.నెం.216/1-బి-1 నందు యం.0-05.ట్లు ప్లాటు నం.41 గల ఖాళీ స్థలమునకు హద్దులు.
తూర్పు :- రోడ్డు. పడమర - 32 వ ప్లాటు M. నాగేశ్వరరావు స్థలం, ఉత్తరం :- 40వ ప్లాటు స్థలం. దక్షిణ :- 42 వ ప్లాటు లక్ష్మయ్య స్థలం.

సయ్యద్ మహమ్మద్ ఖాసీమ్, అడ్వొకేట్, కొత్తపేట, వినుకొండ. సెల్: 9030214799.

విశాలాంధ్ర

బాపట్ల జిల్లా

గ్రామీణులకు సంక్షేమ పథకాలు

విశాలాంధ్ర - రేపల్లె : గ్రామీణ నిరుపేద కుటుంబాలకు కోట్ల రూపాయల సంక్షేమ పథకాలు అందజేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చెందుతుందని జడ్పీటీసీ సభ్యులు బొర్రా శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని నల్లూరులో

నిర్వహించిన రాష్ట్రానికి జగనే ఎందుకు అవసరం అనే కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని ప్రతి సచివాలయ పరిధిలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సంక్షేమ పాలన అందిస్తున్నారని గత ప్రభుత్వం చెయ్యలేని అనేక సంక్షేమ పథకాలను ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అమలు చేశారని గుర్తుచేశారు.ప్రతిపక్షాలు మాత్రం సంక్షేమం ఉంది,గాని అభివృద్ధి ఏదీ అని ప్రశ్నిస్తున్నారని చెప్పారు.గత ప్రభుత్వం వేసిన రోడ్లు నాలుగు సంవత్సరాలలో పాడయ్యాయన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలకు వివిధ పథకాల ద్వారా డబ్బులు పంచుతున్నారని చెప్పారు. నల్లూరు పంచాయితీకి రూ.13పైగా ప్రజలకు సంక్షేమ పథకాలను అందించామన్నారు. కార్యక్రమంలో వైసీపీ రూరల్ అధ్యక్షుడు గాదె వెంకయ్య బాబు, సర్పంచ్ కోన శ్రీనివాసరావు పాల్గొన్నారు.

చేనేత కార్మికులకు మజూరీలు పెంచాలి

విశాలాంధ్ర - రేపల్లె : చేనేత కార్మికులకు మజూరీలు పెంచాలని డిమాండ్ చేస్తూ గురువారం ఉదయం 10 గంటలకు రేపల్లె మండల తాశీల్దార్ కార్యాలయం వద్ద నిర్వహించ తల పెట్టిన నిరసన కార్యక్రమంలో చేనేత కార్మి కులు చేనేత వృత్తు దారులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని చేనేత కార్మిక సంఘాల ఐక్య కార్యాచరణ సమితి నాయకులు కౌతరపు సీతారామయ్య, గొట్టుముక్కల బాలాజీ, మురుగుడు సత్యనారాయణ, మరివాడ వెంకట్రావులు పిలుపునిచ్చారు. బుధవారం పేటేరులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ నిరంతరం పెరుగుతున్న నిత్యవసర వస్తువుల ధరలతో చేనేత కార్మిక కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన చెందారు. మంగళగిరిలో చేనేత కార్మికులకు నూటికి 15శాతం పెంచి పెంచిన మజూరీలు గత మూడు రోజులుగా అమలు చేయడం జరుగుతుందని నాయకులు చెప్పారు. ఈ కార్యక్రమంలో చేనేత నాయకులు దీపాల సత్యనారాయణ, జగ్గారపు కోటేశ్వరరావు, జానం భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు పూర్తి చేయండి

- ఎమ్మెల్యే కరణం

విశాలాంధ్ర - చీరాల : అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తిచేసి వాహన దారులకు ఇబ్బందులు లేకుండా చూడాలని ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణ మూర్తి అన్నారు. చీరాల మసీద్ సెంటర్లో జరుగుతున్న సీసీ రోడ్డు పనులను

బలరామకృష్ణ మూర్తి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రధాన రహదారి మరమ్మతులు చేయడంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని, అధికారులు చిత్తశుద్ధితో పనిచేసి పూర్తి చెయ్యాల న్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అమృతపాణి,చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, వైస్ చైర్మన్ బొనిగల జైసన్ బాబు,కౌన్సిలర్లు కంపా అరుణ్, గుంటూరు ప్రభాకరరావు,కలవకూరి యానాదిరావు,గొట్టిపాటి ఎబినేజర్, తోకల అనిల్,కోలా శివ,కోడూరి ప్రసాద్ రెడ్డి,మల్లీ రామకృష్ణ, దామర్ల శ్రీ కృష్ణ,కట్టా గంగయ్య,మునిసిపల్ డిఈ ఐసయ్య, ఏఈ కట్టా రవి,మునిసిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

26న జిల్లా టెన్నికాయిట్ అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యుల ఎన్నిక

విశాలాంధ్ర-తాడేపల్లి : రాష్ట్ర టెన్నికాయిట్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కేఎన్‌బీ సత్యనారాయణ ఆదేశాల మేరకు నూతనంగా ఏర్పాటైన గుంటూరు జిల్లాకు టెన్నికాయిట్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యుల ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఉమ్మడి గుంటూరు జిల్లా టెన్నికాయిట్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కాట్రగడ్డ అరవింద కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 26వ తేదీ ఆదివారం తాడేపల్లి మండలం కుంచనపల్లిలోని అరవింద ఉన్నత పాఠశాలలో ఎన్నికలు నిర్వహించబడతాయని పేర్కొన్నారు.

వినియోగదారుల హక్కులపై అవగాహన ఉండాలి

విశాలాంధ్ర - చీరాల : వినియోగదారుల హక్కులు ప్రతి విద్యార్థి తెలుసుకోవాలని మేలుకొలుపు కన్స్యూమర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యదర్శి డి. ఇమ్మానియేలు అన్నారు.వినియోగదారుల దినోత్సవం సందర్భంగా వినియోగదారుల వ్యవహారాల శాఖ కమిషనర్ ఆదేశాలు మేరకు ఉన్నత పాఠశాలల్లో విద్యార్థులకు వినియోగదారుల రక్షణ చట్టంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇమ్మనియేలు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వినియోగదారులేనని, కొనుగోలు చేసే వస్తువులు,సేవల్లో లోపాలకు తగిన నష్టపరిహారం పొందే అవకాశం ఈ చట్టం ప్రతి ఒక్కరికీ కల్పించిందన్నారు. విద్యార్థులు రేపటి దేశ భవిష్యత్తని,వారు ఆరోగ్యంగా ఉండాలని,జంక్ ఫుడ్‌కు,కల్తీ ఆహార పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులకు వినియోగదారుల రక్షణకు సంబంధించి రాష్ట్ర పౌరసరఫరాల శాఖ రూపొందించిన గోడ పత్రికలను ప్రధానోపాధ్యాయులు ఎ.వెంకటేశ్వరరావు ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల సోషల్ ఉపాధ్యాయులు కె.వెంకటేశ్వరరెడ్డి, వినియోగ భారతి సంస్థ జిల్లా అధ్యక్షులు ఎస్డి మతీన్,సభ్యులు పి.రాఘవ పాల్గొన్నారు.

అధికార యంత్రాంగం సిద్ధం కావాలి

విశాలాంధ్ర-మంగళగిరి : కులగణన సర్వే ఎంతో సున్నితమైన అంశమని, ఓపిగ్గా విషయాన్ని సేకరించాలని డీఎల్‌డీఓ కె.పద్మావతి సూచించారు. బుధవారం నగరంలోని రాజా వెంకటాద్రి నాయుడు కళావేదిక ఆవరణలో కుల గణన సర్వేపై అవగాహన కార్యక్రమం జరిగింది. డీఎల్‌డీఓ కె.పద్మావతి మాట్లాడుతూ ఈ నెల 27వ తేదీ నుంచి వారం రోజుల పాటు కార్పొరేషన్ పరిధిలో కులగణన జరుగుతుందన్నారు. కులగణన గురించి ముందుగానే వలంటీర్ల ద్వారా ఇంటింటి ప్రచారం నిర్వహించి, అపోహలను తొలగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ అసిస్టెంట్ కమిషనర్ లక్ష్మీపతిరావు, డీసీపీ అశోక్ రాజు, ఏసీపీ వెంకటేశ్వర్లు, సెక్రటరీ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పీహెచ్‌సీ రెండవ వైద్యాధికారిణిగా రమ్య

విశాలాంధ్ర-శావల్యాపురం: స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రెండవ వైద్యాధికారిణిగా రమ్య బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈమె నేషనల్ హెల్త్ మిషన్లో విధులు నిర్వహిస్తూ ఇటీవల జరిగిన కౌన్సిలింగ్‌లో శావల్యాపురం వైద్యాధికారిణిగా నియమించబడ్డారు. ఇప్పటివరకు పీహెచ్సీ డీడీవోగా బాధ్యతలు నిర్వహించిన వైద్యాధికారి వేమూరి వెంకట బాస్కర్ ఈనెల 17న మంగళగిరిలోని ఏపీ సిక్త్ బెటాలియను బదిలీ కావడంతో ఆయన స్థానంలో రెండవ వైద్యాధికారిణిగా రమ్యను ప్రభుత్వం నియమించింది.

ఓటరు జాబితా తయారీకి సహకరించాలి

విశాలాంధ్ర-పొన్నూరు: పారదర్శక ఓటరు జాబితా తయారీలో రాజకీయ పార్టీల ప్రజాప్రతినిధులు భాగస్వామ్యం కావాలని పొన్నూరు ఏఈఆర్వో శ్రీకాంత్ కేదార్నాథ్ అన్నారు. బుధవారం తహసిల్దార్ కార్యాలయంలో నియోజకవర్గ రాజకీయ ప్రతినిధుల సమావేశంలో మాట్లాడారు. డిసెంబర్ 2, 3 తేదీలలో జాబితా సవరణ ప్రత్యేక శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

'ఆడుదాం ఆంధ్ర విజయవంతం' చేయాలి

కలెక్టర్ పి.రంజిత్ బాషా

విశాలాంధ్ర - బాపట్ల : జిల్లాలో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని స్పందన సమావేశం మందిరంలో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని అమలు చేయడానికి తీసుకోవలసిన చర్యలపై అధికారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని డిసెంబరు 15వ తేదీ నుండి ప్రారంభించడానికి చర్యలు తీసుకోవాలని చెప్పారు. గ్రామ, వార్డు స్థాయిలో 5 రోజుల పాటు,మండల స్థాయిలో12 రోజుల పాటు,నియోజకవర్గ స్థాయిలో 5 రోజుల పాటు, జిల్లా స్థాయిలో 7 రోజుల పాటు, రాష్ట్ర స్థాయిలో 5 రోజుల పాటు నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లాలో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంపై ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో జనవరి 26వ తేదీ నాటికి పూర్తి చేయాలన్నారు.

ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో 5 రకాలు క్రికెట్, బాల్‌బాట్మెంట్, వాలీబాల్, కబ్బడీ, ఆటలు నిర్వహించాలన్నారు. క్రీడలు నిర్వహించడానికి అవసరమైన క్రీడా ప్రాంగణాలను సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. క్రీడాకారులకు ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని అధికారులకు చెప్పారు. ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేయాలని ఆయన చెప్పారు. జిల్లాలో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో 1.08,750 మంది క్రీడాకారులను రిజిస్ట్రేషన్ చేయాలన్నారు. 15 సవత్సరాలు నిండిన వారు క్రీడల్లో పాల్గొనేందుకు అర్హులన్నారు.

ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ సి.హెచ్.శ్రీధర్, జిల్లా అదనపు ఎస్పీ ఎస్.పి మహేష్, డి.ఆర్.డి ఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ అర్జున్‌రావు పాల్గొన్నారు.

ఘనంగా ములాయం సింగ్ యాదవ్ జయంతి

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : కుల జనగణన బీసీ సబ్ కోట అమలు చేయటమే ములాయంసింగ్ యాదవ్‌కు ఘన నివాళి అని సమాజ్ వాది జిల్లా అధ్యక్షుడు మేధా శ్రీనివాసరావు తెలిపారు. ములాయం సింగ్ యాదవ్ 84వ జయంతి వేడుకలు సమాజవాది పార్టీ జిల్లా కార్యాలయ ఆవరణలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మేధా శ్రీనివాసరావు మాట్లాడుతూ ములాయం సింగ్ యాదవ్,లాలూ ప్రసాద్ యాదవ్ శరదే యాదవ్,కాన్సిరాం,మాయావతిల సహకారంతో కుల జనగణన మహిళా రిజర్వేషన్లు బీసీ సబ్ కోటా గురించి నిర్విరామంగా కృషి చేశారన్నారు. వారి పోరాట ఫలితమే నేడు బీహార్‌లో నితీష్ కుమార్, తేజస్వి,సమాజవాది పార్టీ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్, ప్రేరణతో అతి తక్కువ కాలంలో కుల జనగణన జరిపి

మొత్తం బీసీలు 63శాతం ఉన్నట్టు తేల్చారన్నారు. జనాభా లెక్కలకు అనుగుణంగా ఎస్సీలకు 20 శాతం ఎస్టిలకు 2 శాతం బీసీ ఓబీసీ లకు 43శాతం రిజర్వేషన్లు పెంపుదల చేశారని తెలిపారు.ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ప్రిన్సిపాల్ దాసరి శ్యామ్ లివింగ్ స్టన్ మోర్ల చిన వెంకటేశ్వరరావు,ఏపీయూడబ్ల్యూజే గౌరవాధ్యక్షులు కోటి ఉమామహేశ్వరరావు,ఆంధ్రప్రదేశ్ రజక సంఘాల ఐక్యవేదిక కార్యదర్శి చేజర్ల సతీష్,మాజీ సైనికులకు కాటి మోషే,సీనియర్ న్యాయవాదులు లంబు సాంబయ్య, అంగలకుదురు నటరాజన్,రిటైర్డ్ హెడ్మాస్టర్ గొర్ల ఏడుకొండలు, బిసి సంక్షేమ సంఘ గౌరవాధ్యక్షులు మద్దిబోయిన తాతయ్య,నియోజకవర్గ అధ్యక్షులు పిన్నిబోయిన వెంకటేశ్వర్లు,కొమ్మనబోయిన వెంకట ఫణి కుమార్,దర్శి చిన్నభాస్కరరావు,దూళిపూడి బసవయ్య, రాయుడు,వెంకయ్య,ఓబిసి నాయకులు వద్దమూడి వెంకట భాస్కరరావు,శరత్ కుమార్, నాగరాజు,తెలుగు రాజు,సీనియర్ జర్నలిస్ట్ నరసింహారావు పాల్గొన్నారు.

స్వయం సహాయక సంఘాలకు సులభ ప్రమాద బీమా

విశాలాంధ్ర - చెరుకుపల్లి : సులభ ప్రమాద భీమాపై బ్యాంక్ ఆఫ్ ఇండియా ,సెర్ప్ సంయుక్త ఆధ్వర్యంలో స్వయం సహాయక సంఘాలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ ఆఫ్ ఇండియా చెరుకుపల్లి బ్రాంచ్ మేనేజర్ శ్రీకాంత్ మాట్లాడుతూ డ్వాక్రా గ్రూపు 20 లక్షలు లోను తీసుకుని అందులో ఒక సభ్యురాలు రెండు లక్షల రూపాయలు తీసుకున్నప్పుడు 52 రకాల ప్రమాద బీమాను చేయించినట్లయితే అనుకోని ప్రమాదం జరిగి మృతి చెందితే బాధితులకు ఐదు లక్షల రూపాయలు ఇన్సూరెన్స్ లభిస్తుందన్నారు.సంవత్సరానికి ప్రతి సభ్యురాలు 1499 రూపాయలు ఇన్సూరెన్స్ చెల్లిస్తే ఐదు లక్షల రూపాయల ప్రమాద బీమా వర్తిస్తుందన్నారు.స్వయం సహాయక

సంఘాలు తీసుకునే లోన్లకు బ్యాంక్ ఆఫ్ ఇండియా అతి తక్కువ వడ్డీ ఛార్జ్ చేస్తుందని మేనేజర్ శ్రీకాంత్ తెలిపారు.డ్వాక్రా గ్రూపులు తీసుకునే రుణ పరిమితిని బట్టి వడ్డీలో స్వల్ప వ్యత్యాసం ఉంటుందన్నారు.గ్రూపులో ఉన్న ప్రతి సభ్యులు తాము తీసుకున్న లోన్‌కి పడే వడ్డీని కచ్చితంగా తెలుసుకోవాలన్నారు.బ్యాంక్ ఆఫ్ ఇండియాలో స్వయం సహాయక సంఘాలకు 26 కోట్ల రూపాయలు రుణాలను అందించినట్లు మేనేజర్ తెలిపారు.ఈ ఆర్థిక సంవత్సరంలో సెప్టెంబర్ త్రైమాసికానికి విజయవాడ జోన్‌లో వ్యాపార పరంగా చెరుకుపల్లి బ్రాంచ్ నెంబర్ వన్ స్థానంలో నిలిచినట్లు బ్రాంచ్ మేనేజర్ శ్రీకాంత్ తెలిపారు.సెర్ప్ మండల కో-ఆర్డినేటర్ రమాదేవి మాట్లాడుతూ ఇటీవల కొంతమంది యానిమేటర్లు గ్రూపులను తమ పరిధి కానప్పటికీ ఇతర బ్యాంకులకు మారుస్తున్నారని ఇది మంచి పద్ధతి కాదని సూచించారు.స్వయం సహాయక సంఘం సభ్యులు ఒక బ్రాంచ్ నుండి వేరొక బ్రాంచ్‌కి టేకవర్ అయ్యేటప్పుడు తప్పనిసరిగా బ్యాంకు మేనేజర్ సంతకం చేయించాలన్నారు.అలా చేయించని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.ఏపీఎం వెంకటేశ్వర్లు, సిసి బాటసారి,యానిమేటర్లు పాల్గొన్నారు.

యువత ఓటు నమోదు చేసుకోవాలి

విశాలాంధ్ర - పర్చూరు : యువత ఓటు నమోదుకు దరఖాస్తులు అందించాలని పర్చూరు నియోజకవర్గ ఎన్నికల అధికారి వెంకటనారాయణ తెలిపారు.స్థానిక డిగ్రీ కళాశాలలో

బుధవారం విద్యార్థులకు ఓటు నమోదుపై అవగాహన కలిగించారు.ఆర్వో వెంకటనారాయణ మాట్లాడుతూ 2024 జనవరి ఒకటి నాటికి ఓటు హక్కును పొందుతారని,18సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరూ ఓటుకు నమోదు చేయాలని సూచించారు. రానున్న ఎన్నికలలో ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు అవగాహన కలిగించారు.ఈ కార్యక్రంలో తాహసిల్దార్ సంధ్య శ్రీ, రెవెన్యూ సిబ్బంది, కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

టీడీపీలోకి చేరికలు

విశాలాంధ్ర - చీరాల రూరల్ : తెదేపా ఇంఛార్జి ఎం.ఎం కొండయ్య ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో పలువురు ఇతర రాజకీయ పార్టీలను వీడి టిడిపిలో చేరారు.పట్టణంలోని దండుబాట,విఠల్ నగర్,హరిప్రసాద్ నగర్, 27,28 వార్డులకు చెందిన

పలు కుటుంబాలు వైకాపా పార్టీ నుండి టిడిపిలో చేరారు. కొండయ్య పార్టీ కండువాలు కప్పి వారిని పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.అలపన రమణమ్మ, సూర్యంల ఆధ్వర్యంలో వాడాడి తిరుమల,నాయని సునీత,అలపన బోడెమ్మ,బూర గౌరి,దల్లి సాయి,నాయని లక్ష్మి,దల్లి మల్లేష్,అలపన పైడెమ్మ,దల్లి రెడ్డి, నిమ్మ జగదీష్,దల్లి రాధాకృష్ణ,దువ్వ వరలక్ష్మి తదితరులు పార్టీలో చేరారు.ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ బలహీన వర్గాలకు అండగా నిలిచిన కొండయ్య నాయకత్వంలో మంచి జరుగుతుందని భావించి తెదేపాలో చేరుతున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో తెదేపా యువనాయకులు ఎం.అమర్ నాథ్ పాల్గొన్నారు.

కుల గణన పారదర్శకంగా చేయాలి

విశాలాంధ్ర - చెరుకుపల్లి : కులగణనను వాలంటీర్లు,సచివాలయ సిబ్బంది పారదర్శకంగా నిర్వహించాలని చెరుకుపల్లి తహసిల్దార్ బి.వెంకటే శ్వర్లు సూచించారు. బుధవారం చెరుకుపల్లి మండల పరిషత్ సమావేశ మందిరంలో పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు, వాలంటీర్లు, సచివాలయ సిబ్బందికి కులగణనపై ఏర్పాటుచేసిన శిక్షణ శిబిరంలో ఆయన పాల్గొని

మాట్లాడారు. ఈనెల 27వ తేదీ నుండి డిసెంబర్ 3వ తేదీ వరకు సిబ్బంది ఇంటింటికి వెళ్లి కులాల వారీగా వివరాలను సేకరిస్తారన్నారు. హిందూ అనే పదం చేర్చని పక్షంలో వారు క్రిస్టియన్స్‌గా నమోదై బీసీలుగా పరిగణింపబడతారని తహసిల్దార్ తెలిపారు.కార్యక్రమంలో ఈఓపిఆర్డి మురళీకృష్ణ,మండల కో-ఆర్డినేటర్ పులిగడ్డ వెంకట శివప్రసాద్ పాల్గొన్నారు.

పెళ్లి కానుక అందజేసిన టీడీపీ నాయకులు

విశాలాంధ్ర-తాడేపల్లి : తాడేపల్లి మండలం వడ్డేశ్వరం గ్రామంలో చావలి శ్రీనివాసరావు కుమారుని వివాహా సందర్భంగా నూతన వధూవరులు స్వరూప-ఆనంద్‌లకు నారా లోకేష్ పంపిన పెళ్ళికానుక, మంగళ సూత్రంను బుధవారం టీడీపీ నాయకులు ఈపూరి బాబు(కోటయ్య), కాట్రగడ్డ మధుసూదనరావు, వడ్డేశ్వరం అబ్రహం, చావలి సురేష్ అందచేశారు.

20వ వార్డులో టీడీపీ భవిష్యత్ గ్యారెంటీ

విశాలాంధ్ర-తాడేపల్లి : మంగళగిరి తాడేపల్లి కార్పొరేషన్ పరిధిలోని టీడీపీ మంగళగిరి నియోజకవర్గ ఎస్టీ సెల్ అధ్యక్షులు ఇట్టా భాస్కర్ ఆధ్వర్యంలో బుధవారం సీతానగరం 20వ వార్డులో బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు.

ఇంటింటికి వెళ్లి బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పోటాబత్తుని శ్రీనివాసరావు పాల్గొన్నారు.

24న మోడల్ ఎన్ఎంఎంఎస్ పరీక్ష

విశాలాంధ్ర - నిజాంపట్నం : జిల్లా స్థాయి తృతీయ మోడల్ ఎన్ఎంఎంఎస్ పరీక్షను ఈ నెల 24వ తేదీన కర్లపాలెం మండలం యాజలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు నిర్వహిస్తున్నట్లు నిజాంపట్నం ఎస్టీయూ మండల శాఖ ప్రధాన కార్యదర్శి ఎన్.వి సుబ్బారావు తెలిపారు.బుధవారం అయన మాట్లాడుతూ జిల్లా మొదటి డీఈఓ పి.వి.జె రామారావు అశీస్సులతో,రాష్ట్రోపాధ్యాసంఘం జిల్లా శాఖ వారి అధ్వర్యంలో నిజాంపట్నం, కర్లపాలెం మండలాల ఎస్టీయూ శాఖల సహకారంతో ఈ మోడల్ పరీక్షను నిర్వహిస్తున్నామని చెప్పారు.ఈ పరీక్ష ఉదయం 10 నుండి మధ్యాహ్నం 1గంట వరకు జరుతుందని, పరీక్ష కేవలం ఇంగ్లీష్ మీడియంలో మాత్రమే నిర్వహిస్తున్నట్లు చెప్పారు.మారిన సిలబుస్‌ను అనుసరించి రాష్ట్రంలోనే మొట్ట మొదటిసారి నిర్వహిస్తున్న ఈ మోడల్ ఎన్ఎంఎంఎస్ పరీక్షకు జిల్లాలోని అన్ని పాఠశాలల విద్యార్థులు పాల్గొనవచ్చు అని చెప్పారు.ఆసక్తి గల విద్యార్థులు పరీక్ష ప్రవేశ రుసుము రూ.10 ఫోన్ పే నంబర్ 9393919120కు చెల్లించి వెంకట సుబ్బారావు సెల్ 8466858723, పరిశుద్ధరావు సెల్ 70755 23154, గుడారంకయ్య సెల్ 9866407282 నంబర్లకు ఫోన్ చేసి తమ పేర్లను ఈ నెల 23లోపు నమోదు చేసుకోవాలని ముందుగా పేర్లు నమోదు చేసుకోకుండా వచ్చే విద్యార్థులకు పరీక్ష నిర్వహించడం జరగదన్నారు.పరీక్షరాసే విద్యార్థులకు మధ్యాహ్నం భోజన ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.పరీక్షలో విజయం సాధించిన విద్యార్థులకు షీల్డ్,నగదు బహుమతులు అలాగే మండలం వారీగా కన్సోలేషన్ బహుమతులు అందజేయడం జరుగుతుందని తెలిపారు.జిల్లాలోని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

ప్రజాసేవకే పునరంకితమైన డాక్టర్ ఎమ్మెస్సెస్ కోటేశ్వరరావు

విశాలాంధ్ర-మంగళగిరి : స్వర్గీయ ఎన్టీఆర్ స్ఫూర్తితో రాజకీయాల్లోకి వచ్చిన డాక్టర్ ఎమ్మెస్సెస్ నిస్వార్థ సేవలందించడం ద్వారా ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని టీడీపీ నాయకులు పేర్కొన్నారు. మాజీ మంత్రి స్వర్గీయ డాక్టర్ ఎమ్మెస్సెస్ కోటేశ్వరరావు 22వ వర్ధంతి సభ మంగళగిరి టీడీపీ కార్యాలయం ఎమ్మెస్సెస్ భవన్‌లో మంగళగిరి పట్టణ అధ్యక్షులు దామర్ల రాజు, మంగళగిరి రూరల్ అధ్యక్షులు తోట పార్థసారథి అధ్యక్షతన బుధవారం జరిగింది. మొదట టీడీపీతో పాటు అఖిలపక్ష పార్టీల నాయకులు, కార్యకర్తలు బస్టాండు సెంటరులో ఉన్న డాక్టర్ ఎమ్మెస్సెస్ కోటేశ్వరరావు, ఎన్టీఆర్ విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పార్టీ కార్యాలయంలో ఎమ్మెస్సెస్ కోటేశ్వరరావు విగ్రహానికి నివాళులర్పించి వర్ధంతి సభలో పలువురు నాయకులు ప్రసంగించారు. డాక్టర్ కోటేశ్వరరావుతో తమకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ ఆయన మంగళగిరి నియోజకవర్గంలో చేసిన సేవలను కొనియాడారు. టీడీపీ, సీపీఐ, సీపీఎం, జనసేన నాయకులు మాట్లాడుతూ ఎమ్మెస్సెస్ కోటేశ్వరరావు వ్యక్తి కాదు గొప్ప శక్తి అని వ్యాఖ్యనించారు. ఎవరినైనా ఆకట్టుకునే గుణం ఉన్న వ్యక్తి అని, మంగళగిరి నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిలో ప్రత్యేక ముద్ర వేసుకున్న వ్యక్తి డాక్టర్ ఎమ్మెస్సెస్ కోటేశ్వరరావు అని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ, సీపీఎం జనసేన, నాయకులు, టీడీపీ రాష్ట్ర, పార్లమెంట్, నియోజకవర్గ టీడీపీ నాయకులు, కార్యకర్తలు, తెలుగుమహిళ విభాగం, అన్ని అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, ఎమ్మెస్సెస్ కోటేశ్వరరావు అభిమానులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

సజ్జల అసలు దొంగ : ప్రత్తిపాటి

విశాలాంధ్ర-చిలకలూరిపేట: రాష్ట్రంలో ప్రజల వ్యక్తిగత సమాచారం చౌర్యంలో అడ్డంగా దొరికిన వైసీపీ దొంగలే ఇప్పుడు దొంగ దొంగ అని అరుస్తున్నారంటూ జగన్ ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డిపై మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. 'ఉల్టా చోర్ కొత్వాల్ కో డాంటే ' అన్నమాట సజ్జల, వైసీపీ తీరుకు అతికినట్లు సరిపోతుందని మండిపడ్డారు. వాలంటీర్ వ్యవస్థను అడ్డం పెట్టుకుని ఐప్యాక్ ద్వారా జగన్ ప్రభుత్వం ఏం చేస్తుందో అందరికీ తెలిసిన బహిరంగ రహస్యమని వ్యాఖ్యానించారు. ఇవాళ రాష్ట్రంలో ప్రజల పుట్టుమచ్చలు తప్ప అన్ని వివరాలు వైసీపీ వాలంటీర్ల ద్వారా సేకరిస్తోందని అన్నారు. వాటి ఆధారంగా ప్రతి నియోజకవర్గంలో భారీగా ఓట్లు తొలగించారని, ఎంతోమందికి సంక్షేమ పథకాలు నిలిపివేశారని మండిపడ్డారు.

రేషన్ పంపిణీ వాహనాలపై మోదీ ఫొటో పెట్టాలి

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : రేషన్ పంపిణీ వాహనాలపై నరేంద్ర మోడీ ఫోటో పెట్టాలని బిజెపి యువమోర్చా రాష్ట్ర ట్రెజరర్ బి.కృష్ణ చైతన్య తెలిపారు. కృష్ణ చైతన్య జిల్లా అధ్యక్షులు నాశన మణికుమార్ డిఆర్ఓ పి.వెంకటరమణకి వినతిపత్రం అందజేశారు.అనంతరం చైతన్య మాట్లాడుతూ ఏపీలో ఏటా రేషన్ కోసం రూ. 6000 కోట్లు పైగానే కేంద్రం ఖర్చు పెడుతుందని

ప్రజలకు సంక్షేమ పథకాలు బిజెపి అందిస్తుంటే వైసీపీ ప్రభుత్వం తాను అందిస్తున్నట్లు ప్రచారం చేసుకుంటుందన్నారు. రేషన్ వాహనాలపై నరేంద్ర మోడీ ఫోటో డిసెంబర్ 2వ తారీకు లోపున ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మణికుమార్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో ప్రజల వద్దకే రేషన్ సరఫరా చేస్తున్నా వాహనాలపై ప్రధాని నరేంద్ర మోడీ ఫోటో లేకపోవడం వైసిపి ఒంటెద్దు పోగడలకు నిదర్శనంగా ఉందని ఎద్దేవా చేశారు.రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతి నెలా 1.5 కోట్ల రేషన్ కార్డులలో 60శాతం పైగా పి.హెచ్.హెచ్, ఏ.ఏ వై,ఎన్.ఎస్.ఎఫ్.ఏ పథకం ద్వారా ఆహార ధాన్యాలు అందుతున్నాయన్నారు. రెండో తేదీన రేషన్ వాహనాలపై నరేంద్ర మోడీ ఫోటో లేకపోతే బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి, బిజెపి యువమోర్చా రాష్ట్ర అధ్యక్షులు మిట్ట వంశీకృష్ణ నాయకత్వంలో ప్రతి రేషన్ వాహనంపై నరేంద్ర మోడీ ఫోటోలను ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి యువమోర్చా నాయకులు ప్రధాన కార్యదర్శి శివ పోతురాజు,సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ కుమార్ రాజా,ఆర్టిఐ సెల్ జిల్లా కన్వీనర్ నరేంద్ర గుప్తా, పట్టణ యువమోర్చా అధ్యక్షులు నరేష్, పిట్టలవానిపాలెం యువమోర్చా మండల అధ్యక్షులు రాము తదితరులు పాల్గొన్నారు.

పంటలపై వచ్చే తెగుళ్లను అరికట్టాలి

విశాలాంధ్ర-పర్చూరు: పంటలపై వచ్చే తెగుళ్ళను, పురుగులను సమగ్ర సస్యరక్షణ పద్ధతుల ద్వారా అరికట్టాలని వ్యవసాయ శాస్త్రవేత్తలు తెలిపారు. మండలంలోని కొత్తపాలెం

గ్రామంలో బుధవారం బాపట్ల ఆత్మవారి సౌజన్యంతో జిల్లా వనరుల కేంద్రం, ఏరువాక కేంద్రం శాస్త్రవేత్తలు పంటలను పరిశీలించి రైతులకు పంటలపై సూచనలు సలహాలు ఇచ్చారు. వ్యవసాయ సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ సాంబశివరావు మాట్లాడుతూ వరి, మిరప పంటలపై వచ్చే తెగుళ్ల నివారణకు చర్యలను తెలిపారు. ఏరువాక శాస్త్రవేత్త డాక్టర్ ఓబయ్య మాట్లాడుతూ మొక్కజొన్న పంటలో వచ్చే కత్తెరపురుగు నివారణకు స్పైనోసాడ్ 60 ఎంఎల్‌ను 200 లీటర్ల నీటిలో కలిపి మొవ్వ లోపల భాగాలలో పిచికారి చేయాలని తెలిపారు. శాస్త్రవేత్త డాక్టర్ రాధాకృష్ణ మాట్లాడుతూ మినుము, శనగ పంటలపై ఆశించే తెగుళ్ళ నివారణ చర్యలను తెలిపారు. డీఆర్సీ డీడీఏ విజయ నిర్మల మాట్లాడుతూ వరికి బదులు ప్రత్యామ్నాయ పంటలను వేయాలని సూచించారు. మండల వ్యవసాయ అధికారి రామ్మోహనరెడ్డి మాట్లాడుతూ శనగ విత్తనాలను శుద్ధిచేసే విధానాన్ని రైతులకు తెలిపారు. వీఏఏలు నాగబాబు, హేమంత్, రైతులు ఉన్నారు.

ఓటర్ల జాబిత ప్రచురణకు సహకరించాలి

విశాలాంధ్ర - బాపట్ల : జిల్లాలో ఓటర్లు జాబితా ప్రచురించడానికి రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా కోరారు. బుధవారం కలెక్టరేట్‌లోని

ఆయన ఛాంబర్‌లో రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఓటర్లు జాబితా ప్రచురించడానికి తీసుకోవలసిన చర్యలపై సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఓటర్ల నమోదు కోసం వచ్చిన అర్జీలను వెంటనే విచారణ చేసి పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఇప్పటి వరకు వచ్చిన ఫాం 6,7 అర్జీలను విచారణ చేసి కంప్యూటర్‌లో పొందుపరచడం జరిగిందన్నారు.ఈ సమావేశంలో వైసీపీ ప్రతినిధి కె.కిషోర్, బీఎస్పీ ప్రతినిధి కాగిత కోటేశ్వరరావు, బీజేపీ ప్రతినిధి కె.రామకృష్ణ, సీపీఎం ప్రతినిధి ఎన్. కోటేశ్వరరావు., ఎస్.కె.మహమ్మద్ గౌస్ బాషా పాల్గొన్నారు.

శ్రీనివాసరావుకు పదోన్నతి అభినందన సన్మాన సభ

విశాలాంధ్ర - బాపట్ల : రేపల్లె రేంజ్ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్‌గా రెండు సంవత్సరాలు విధులు నిర్వహించిన పి. శ్రీనివాసరావుకు ప్రకాశం జిల్లా కనిగిరి అసిస్టెంట్ కన్సర్వేటర్(ఏసీఎఫ్)గా

పదోన్నతి పొందారు. ముత్తాయిపాలెం సెక్షన్ నర్సరీలో బుధవారం అభినందన సన్మాన సభ జరిగింది. రేపల్లె ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్‌గా శ్రీనివాసరావు గోల్డ్ మెడల్ పొందారు. విధినిర్వహణలో ఆయన చేసిన సేవలను కొనియాడారు. శ్రీనివాసరావును దృశ్యాలువ పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల డీఎఫ్‌వో ఎల్. భీమయ్య, రేపల్లె ఇంచార్జ్ ఎఫ్ఆర్‌వో వి.వి. రమణారావు, బాపట్ల ఆర్వో బాలకృష్ణ, అటవీ సిబ్బంది, బాపట్ల డివిజన్ టింబర్ తదితరులు పాల్గొన్నారు.

మేలైన యాజమాన్య పద్ధతులు పాటిస్తే అధిక ధర

విశాలాంధ్ర - కర్లపాలెం : మేలైన యాజమాన్య పద్ధతులు పాటించే రైతులకు ప్రభుత్వం సర్టిఫికేట్ ఇచ్చి పంట దిగుబడి అధిక ధరకు విక్రయించుకునే విధంగా చర్యలు తీసుకుంటుందని పొలంబడి డీడీఏ బాల నాయక్ తెలిపారు. మండలంలోని బుద్దం గ్రామంలో పొలంబడి మేలైన యాజమాన్య పద్ధతులపై రైతులకు

అవగాహన కల్పించారు. పొలంబడి ఏడీఏ వెంకటేశ్వర్లు రైతులు పాటించే సమగ్ర యాజమాన్య పద్ధతులు రైతులు ఆచరిస్తున్న పద్ధతులకు మధ్య వ్యత్యాసాన్ని అనుభవాలను తెలుసుకుని పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏడీఏ లక్ష్మి , వ్యవసాయాధికారి సుమంత్ కుమార్, గ్రామ వ్యవసాయ సహాయకులు బాజి, గోపి, సునీత, రైతులు ఉన్నారు.

చంద్రబాబు, పవన్‌తోనే సువర్ణపాలన

విశాలాంధ్ర - కర్లపాలెం : తెదేపా అధినేత నారా చంద్రబాబునాయుడు జనసేన నేత పవన్‌కళ్యాణ్‌ల తోనే రాష్ట్రంలో సుభిక్ష పాలన సాధ్యమవుతుందని టీడీపీ జనసేన నాయకులు ఇంటింటికి తెలుగుదేశం, జనసేనపార్టీ కార్యక్రమం నిర్వహించారు. బాబు షురిటీ - భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా కర్లపాలెం పంచాయితీలో 133వ

బూత్‌లో బుధవారం ఇంటింటికీ తిరిగి 2024 టీడీపీ జనసేన పార్టీల మ్యానిఫెస్టో వివరించారు. 18 ఏళ్లు నిండి ఇంకా ఓటు నమోదు చేసుకొని యువతి,యువకులను గుర్తించి అవగాహన కల్గిస్తున్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఉపాధ్యక్షులు చిలకల సురేంద్ర బాబు,మాజీ సర్పంచ్ బొద్దుకురి విజయ, మహిళా అధ్యక్షురాలు సునీత,ఝాన్సి, సావిత్రి,అంగలకుదురు వాసు బాబు, ఆశీర్వాదం ఉన్నారు.

సామాజిక న్యాయం కోసమే కులగణన

విశాలాంధ్ర - చీరాల రూరల్ : మన దేశంలో ఎప్పుడో 1872లో జరిగిన జనాభా లెక్కలను ఆధారంగా చేసుకుని ఇప్పటికీ జనాభా లెక్కలు ప్రతి పది సంవత్సరాలకు చేస్తున్నా రని దీనితో సామాజిక వాస్తవ పరిస్థితిని అంచనా వేసి,వెనుక బడిన వర్గాల అభ్యున్నతి కోసం చర్యలు చేపట్టే అవకాశం తగ్గిపోతుందని ఎంపీడీఓ నేతాజీ, తహశీల్దార్ ప్రభాకరరావులు

అన్నారు.నవంబర్ 27వ తేదీ నుండి ప్రారంభమయ్యే కులగణనపై ఎంపీడీఓ కార్యాలయ సమావేశ మందిరంలో శిక్షణా కార్యక్రమాన్ని మంగళవారం, బుధవారలలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో విడతల వారీగా వివిధ రకాల సచివాలయ సిబ్బందికి శిక్షణను అందించారు.కుల గణన వలన సమాజములో వెనుక బడినవర్గాల అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకోవచ్చునని తెలిపారు.ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించి ఖచ్చితమైన సమాచారం సేకరించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఈఓ పీఆర్ అండ్ ఆర్‌డీ బీ.మురళీ బాపూజీ,పంచాయతీ కార్యదర్శులు,సిబ్బంది, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.